

జీవించేందుకే మనిషి తినాలి
సమాజ సంక్షేమానికి జీవించాలి
- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



## పాఠకులకు విజ్ఞప్తి

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ :

janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 7013030690



సంపుటి : 4 | సంచిక : 323 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 06-06-2025 | పేజీలు : 7


# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- చెట్లు పెంచని వారు స్వచ్ఛమైన గాలిని ఆశించడం సమంజసమా?
- ఏపీలో 2029 నాటికి 37 శాతం, 2047కి 50 శాతం గ్రీన్ కవర్ లక్ష్యం
- సీడ్ రాఖీతో ఆడబిడ్డలు పర్యావరణానికి దోహద పడాలి
- ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- అటవీ, పర్యావరణ శాఖ సలహాదారుగా ఆంధ్రా ఫారెస్ట్ మ్యాన్ అంకారావును నియమించిన సీఎం
- ఒక్క రోజులో కోటి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం
- రాజధాని గ్రామం అనంతవరంలో ఏడీసీ పార్కులో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి మొక్కలు నాటిన ముఖ్యమంత్రి




**అమరావతి, జూన్ 5 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** 'పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత కావాలి. స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. చెట్లను పెంచని వారు స్వచ్ఛమైన గాలిని ఆశించడం సమంజసమా? పర్యావరణాన్ని కాపాడటంలో దేశానికే ఆదర్శంగా ఏపీని తీర్చిదిద్దుతాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తుళ్లూరు మండలం అనంతవరంలో చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏడీసీఎల్ పార్కులో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి మొక్కలు నాటారు. సభా వేదిక వద్ద పర్యావరణ పరిరక్షణ నిమిత్తం కాలుష్య మండలి ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు.

**2047 నాటికి 50 శాతం పచ్చదనం :**
'ఒక్కరోజే కోటి చెట్లను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎంతో ఆనందాన్నిస్తోంది. వచ్చే పర్యావరణ దినోత్సవం నాటికి రాష్ట్రంలో 5.58 కోట్ల మొక్కలు పెంచాలని సంకల్పించాం. రాష్ట్రంలో 37,421 చదరపు కిలోమీటర్ల పరిధిలో అడవులున్నాయి. రాష్ట్ర విస్తీర్ణంలో ఇది 23 శాతం. అటవీయేతర ప్రాంతంలోని పచ్చదనంతో కలిపి రాష్ట్రంలో 30.05 శాతం పచ్చదనముంది. దీన్ని 2047 నాటికి 50 శాతానికి తీసుకెళ్లడం లక్ష్యంగా పెట్టుకున్నాం. పచ్చదనంలో మనం దేశానికే ఆదర్శంగా నిలవాలి. గత పాలకులు ఫోటోల కోసమే చెట్లు నాటేవారు. ప్రస్తుతం గ్లోబల్ వార్మింగ్ ప్రపంచానికి సవాల్ విసురుతోంది. వర్షాలు కురవడం తగ్గిపోయింది. భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయి. సాగు ప్రమాదంలో పడుతోంది. ఫ్లోరైడ్ పెరిగి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. ఈ ప్రమాదం నుంచి బయటపడేందుకు ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలి.

**నా మనసుకు దగ్గరగా పర్యావరణ శాఖ :**
'గత ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో వస్తున్నాడంటే కింద రోడ్ల పక్కనున్న చెట్లు నరికేసేవారు. మేం పర్యటనలకు వస్తుంటే ఎక్కడైనా చెట్లు నరుకుతున్నారా? చెట్లు పెంచడం మన బాధ్యత... నరకడం దుర్మార్గం. కొన్ని దేశాల్లో చెట్లు నరికితే జైళ్లలో పెడతారు. ప్రభుత్వ అనుమతి లేకుండా చెట్లు నరక్కూడదు. వనజీవి రామయ్య నా దగ్గరకు ఎప్పుడు వచ్చినా మొక్క తెచ్చేవారు. ఆయన జీవితమంతా ఊరూరా తిరిగి మొక్కలు పెంపకంపై అవగాహన కల్పించారు. ఆయన మనందరికీ స్ఫూర్తి. నా చిన్నతనంలో మా గ్రామంలో కేశవ నాయుడు అనే సామాజిక కార్యకర్త కూడా అడవులు నరక్కుండా తీసుకున్న చర్యలు నాలో స్ఫూర్తి నింపాయి. అలాగే నా మనసుకు దగ్గరైన పర్యావరణ శాఖను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిర్వహించడం సంతోషాన్నిస్తోంది.

**'సీడ్ రాఖీ'తో ఆడబిడ్డలు పర్యావరణానికి దోహద పడాలి :**
ప్లాస్టిక్ చాలా ప్రమాదకరం. ప్రకృతిని నాశనం చేస్తోంది. పశువులు ప్లాస్టిక్ తింటే.. వాటి పాలు మనం తాగుతున్నాం. కుళ్లిన చికెన్‌ను చేపలకు మేతగా వేస్తున్నారు. అందుకే పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నాం. చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాం. గుంటూరు, విశాఖలో చెత్త నుంచి కరెంటు ఉత్పత్తి చేసే ప్లాంట్లు ఏర్పాటు చేశాం. గత ప్రభుత్వం దీనిపైన నిర్లక్ష్యంగా వ్యవహరించింది. పట్టణాల్లో 90 శాతం పొడి చెత్తను ఎనర్జీకి ఉపయోగిస్తాం. గ్రామీణ ప్రాంతాల్లో వేస్ట్ కంపోస్టు కేంద్రాలు నెలకొల్పాం. రీ సైక్లింగ్ కింద ఇప్పటికే 87 మున్సిపాలిటీల్లో 157 రెడ్యూస్, రీ యూజ్, రీ సైకిల్ సెంటర్లు ఏర్పాటు చేశాం. ఈ ఏడాది అక్టోబర్ 2 నాటికి 17 కార్పొరేషన్లు, వచ్చే ఏడాది జూన్ 5 నాటికి మొత్తం రాష్ట్రాన్ని'సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ రహితంగా మార్చుతాం. 175 నియోజకవర్గాల్లోనూ నగర వనాలు ఏర్పాటు చేస్తాం. మీ అన్నదమ్ముల నక్షత్రాలకు చెందిన మొక్కల విత్తనాలతో తయారుచేసిన సీడ్ రాఖీలను ఆడబిడ్డలంతా కట్టాలి.

**సుందర నగరంగా అమరావతి :**
టీడీపీ, జనసేన, బీజేపీ ఏపీలో చరిత్ర సృష్టించి నిన్నటికి ఏడాది పూర్తయింది. విధ్వంసం నుంచి రాష్ట్ర పునర్నిర్మాణం వైపు అడుగులు వేస్తున్నాం. వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ముందుకు వెళుతున్నాం. అమరావతి రాజధాని భవిష్యత్ తరాలకు దిక్సూచిగా మారుతుంది. దేవతల రాజధానిలో మనం ఉంటడం అదృష్టం. సుందర నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతాం. మియావాకీ తరహా గార్డెన్లు సహా అనేక దేశాల గార్డెన్లు అమరావతిలో పెంచుతాం. ఒకప్పుడు కరెంటు లేని స్థితి నుంచి... ఇప్పుడు మీ ఇంటి పైనుంచి కరెంటు ఉత్పత్తి చేసే స్థాయికి చేరుకున్నాం. ఎస్సీ, ఎస్టీలకు 2 కిలోవాట్ల వరకు సోలార్ ప్యానెళ్లు ఉచితంగా అమరుస్తాం. గ్రీన్ ఎనర్జీలో ఏపీని అగ్రస్థానంలో నిలుపుతాం.

**సలహాదారుగా అంకారావు :**
ఈ నెల 21వ తేదీన ప్రధాని మోదీ ఆధ్వర్యంలో విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నాం. అక్కడ ఒకేరోజు 5 లక్షల మంది యోగా చేసేలా ఏర్పాట్లు చేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మంది లక్ష కేంద్రాల్లో యోగా సాధన చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 25 లక్షల మందికి యోగా సర్టిఫికెట్లు అందజేస్తాం. యోగా మన జీవితంలో భాగం కావాలి. ఆయుష్ ద్వారా యోగాను ప్రతి ఒక్క ఇంటికి చేర్చేందుకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా శిక్షణ ఇస్తున్నాం. నల్లమల అడవులను పరిరక్షిస్తున్న కొమెర అంకారావును అడవులు, పర్యావరణ శాఖ సలహాదారుగా నియమిస్తున్నాం' అని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

# చెట్లే మనిషి ఆనవాళ్లు


- వచ్చే ఏడాదికి అయిదు కోట్ల మొక్కలు నాటి పెంచడమే లక్ష్యం
- నల్లమల కోసం మూడు దశాబ్దాలుగా పని చేస్తున్న అంకారావు జీవితం స్ఫూర్తిదాయకం
- అడవుల పెంపకమే కాదు... కార్చిచ్చుల నివారణకు సదస్సులు
- పర్యావరణంపై అవగాహన కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్

**అమరావతి, జూన్ 6 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** 'మా చిన్ననాటి కాలంలో మిత్రులకు ఇంటి చిరునామా చెప్పేటపుడు గుర్తులుగా చెట్ల పేర్లు చెప్పేవాళ్లం. మా ఇంటి ముందు ఫలానా చెట్టు ఉంటుందనో, వారి ఇంటి ముందు గోరింటాకు చెట్టు అంటూ ఆనవాళ్లు చెప్పేవాళ్లం. మనిషికి ఆనవాళ్లు చెట్లు, వృక్షాలే. వాటితో మన జీవనం.. జీవితం ముడిపడి ఉంద'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారు. నా వ్యక్తిగత జీవితంలో ఇప్పటి వరకు పర్యావరణాన్ని పెంపొందించే దిశగా పలు కార్యక్రమాలు చేశానని, ఇక మీదట దాన్ని సమాజం మొత్తానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దుతానని చెప్పారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తాడికొండ నియోజకవర్గం, అనంతవరంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోపాటు పవన్ కళ్యాణ్ హాజరై మొక్కలను నాటి, అనంతరం జరిగిన సభలో ప్రసంగించారు. ఈ ఒక్క రోజే కోటి మొక్కలు నాటడం.. వచ్చే ఏడాదికల్లా అయిదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "చెట్టు మనకు ఆధారం. చెట్లు లేని భూమిని ఊహించలేము. నల్లమల అటవీ పరిరక్షణ కోసం మూడు దశాబ్దాలుగా అలుపెరగకుండా పని చేస్తున్న కొమ్మిర అంకారావు లాంటి వ్యక్తి జీవితం భావితరాలకు స్ఫూర్తివంతం. అంకారావు గురించి తెలుసుకున్న కొద్దీ మరింత ఆసక్తిని కలిగిస్తుంది. పర్యావరణం, మొక్కల పెంపకం, అడవుల్ని సంరక్షించుకోవడం అనేది మనిషి ప్రాథమిక బాధ్యత అని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. నేను ప్రతిసారి వ్యక్తిగతంగా పర్యావరణం గురించి చాలా పనులు చేశాను. ఇక వచ్చే ఏడాది ఇదే సమయానికి అయిదు కోట్ల మొక్కల పెంపకం అనేది లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తాను. ఆ అనుభవాలను వచ్చే ఏడాది మీ అందరి ముందు పంచుకుంటాను. కార్చిచ్చులు ఆపేందుకు గొర్రెల కాపర్లకు తగిన అవగాహన సదస్సులు నిర్వహిస్తాం. వాటిని నివారించేలా ప్రణాళికతో ముందుకు వెళతాం.

**50 శాతానికి పచ్చదనం లక్ష్యం నిర్దేశించిన ముఖ్యమంత్రి చంద్రబాబు :**
రాష్ట్రంలో పచ్చదనం మీద మేమంతా రకరకాల లెక్కలు చెబుతుంటే, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రం కచ్చితంగా రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపొందాలని బలంగా చెప్పారు. లక్ష్యాలను మాకు నిర్దేశించారు. ప్రకృతి పరిరక్షణ మీద, పర్యావరణం మీద అవగాహన కలిగిన గొప్ప ముఖ్యమంత్రి చంద్రబాబు. దీనికి అనుగుణంగా మేం కూడా నగర వనాలు, అడవుల సంరక్షణ, కార్చిచ్చుల నిరోధం, మొక్కల పెంపకం మీద ఓ ప్రణాళికను నిర్దేశించుకొని ముందుకు వెళతాం. చంద్రబాబు హయాంలో నీరు - చెట్టు వంటి పనులు విజయవంతంగా నిలిచాయి. ఆయన విజన్‌లో పచ్చదనానికి అధిక ప్రాధాన్యత ఉంటుంది. చంద్రబాబు మార్గదర్శకంలో అద్భుతమైన పచ్చటి ప్రగతిని సాధించి, తగిన విధంగా బాధ్యతను నిర్వర్తిస్తాం" అన్నారు. అంకారావును అటవీ శాఖ సలహాదారుగా నియమిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ వేదిక నుంచి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రవణ్ కుమార్, కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ కృష్ణయ్య, అమరావతి డవలప్మెంట్ బోర్డు ఛైర్మన్ లక్ష్మీ పార్థసారథి, అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, పీసీసీఎఫ్ ఎ.కె.నాయక్, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.




## జీవితం - వి"చిత్రం"




## ఈ రోజు పంచాంగం వేళలు

తేదీ : 06 జూన్ 2025,

తిథి : శుద్ధ దశమి (తె.02:21 వ.కు), శుద్ధ ఏకాదశి (07తా తె.04:52 వ.కు), నక్షత్రం : హస్త (ఉ.06:37వ.కు),

బ్రహ్మ ముహూర్తం : తె.04:01ల తె.04:49,

రాహుకాలం : ఉ.10:29ల మ.12:6,

యమగండం : మ.03:20ల మ.12:06,

వర్జ్యకాలం : మ.03:39 సా.05:40

## ఈ రోజు నమాజ్ వేళలు

తేదీ : 06 జూన్ 2025,

ఫజర్ : తెల్లవారుజామున గం. 04:30

సూర్యోదయం : ఉదయం గం. 05:49

జొహర్ : మధ్యాహ్నం గం. 12:19

అసర్ : సాయంత్రం గం. 03:43

మఘ్రిబ్ : సాయంత్రం గం. 06:48

ఇష : రాత్రి గం. 08:07


డిజిటల్ పోటీ ప్రపంచంలో ఎదగాలంటే వెబ్ సైట్ తప్పనిసరి.
అతి తక్కువ ధరకే చేయబడును
- న్యూస్ వెబ్ సైట్
- ఈ పేపర్ వెబ్ సైట్
- ఇన్ఫర్మేషన్ వెబ్ సైట్
- బిజినెస్ వెబ్ సైట్
- వ్యక్తిగత వెబ్ సైట్
- ఆర్గనైజేషన్ వెబ్ సైట్
సెల్/వాట్సప్ +91-9642067900 వివరములకు సంప్రదించండి
• మీకు నచ్చిన విధంగా చేయబడును
WEB DIGITAL WAY
Visit www.webdigitalway.com



జన స్వరం
విలేకరులు కావలెను
"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు
రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..
అసక్తి ఉన్న వారు సంప్రదించండి..
సాయి కల్యాణ్
ఫోన్ నెం : 7013030690
మేనేజింగ్ డైరెక్టర్, జనస్వరం మీడియా

# ఇది ఖాళీ కడుపు తొక్కిసలాట కాదు.. కడుపు నిండిన తొక్కిసలాట..

ఆఫ్రికా లాంటి పేద దేశాలు, పాలస్తీనా లాంటి యుద్ధదేశంలో ఆకలి కోసం తోక్కిసలాట చావులు విన్నాం. కానీ.. మన భారతదేశంలో ఆటల చావులు వింటున్నాము. గెలుపును స్ఫూర్తిగా తీసుకోవాలి. కానీ.. 20 సంవత్సరాలలోపు పిల్లల ప్రాణాలు పోగొట్టు కోవాలా..??

**అభిమానం కాదు.. పిచ్చి అయిదంటే జీవితమే అంధకారం :**
ఒకప్పుడు అభిమానం అంటే ప్రేమ, గౌరవం, ఆదరణ అనే శుభ భావనల ప్రతిరూపంగా భావించేవారు. కానీ ఇటీవలి కాలంలో అదే అభిమానం విచక్షణ కోల్పోయిన అంధ ఆరాధనగా మారి, అనేక కుటుంబాల్లో శోకాన్ని తెచ్చిపెడుతోంది. అభిమానానికి ఒక హద్దు ఉండాలి – ఆ హద్దులు దాటి వెళ్లిన ప్రతిసారి అది వ్యక్తిగతంగా, సమాజపరంగా తీవ్ర పరిణామాలకు దారితీస్తోంది.

**ప్రాణాలపై పిచ్చి అభిమానపు ధాటి :**
హైదరాబాద్లో జరిగిన ఒక సినీ ప్రమోషన్ ఈవెంట్‌లో సెలెబ్రిటీని చూసేందుకు వేచి ఉన్న వారిలో తొక్కిసలాట జరిగింది. ఒక మహిళ అక్కడే ప్రాణాలు కోల్పోగా, ఆమె కుమారుడు ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బెంగళూరులో ఐపీఎల్ విజయం అనంతరం జరిగిన విజయోత్సవ ర్యాలీలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆటగాళ్ల గెలుపు ఆనందానికి మద్దతుగా వెళ్లినవాళ్లే బలయ్యారు. ఈ సంఘటనలు ఒక్కటే కాదు – తరచూ ఈ దేశంలో చోటు చేసుకుంటున్న భయంకర ఘటనలు అభిమానం అనే పదాన్ని ఫ్యానిజం అనే మనోవ్యాధిగా మార్చేశాయి.

**ఇలాంటి విషాద ఘటనలకు బాధ్యత ఎవరిది? :**
– గుడ్డిగా ఆరాధించే అభిమానులదా?
– భద్రతా ఏర్పాట్లలో నిర్లక్ష్యం చేసిన నిర్వాహకులదా?
– పబ్లిక్ ఈవెంట్‌లకు తగిన ఏర్పాట్లు చేయని ప్రభుత్వ యంత్రాంగాలదా?
చివరికి బాధితులు మాత్రం ఎప్పటిలాగే సామాన్య ప్రజలే. వాళ్ల తప్పు ఏమీ లేకుండా జీవితాన్ని కోల్పోవడం బాధాకరమైన దుర్మార్గం.

**ఫ్యానిజం – అభిమానం కాదు, ప్రమాదకర వ్యాధి :**
సెలబ్రిటీలు, క్రికెటర్లు, నాయకులు మనకో ప్రేరణ అయి ఉండవచ్చు. కానీ వాళ్ల కోసం మన జీవితాన్ని తాకట్టు పెట్టడం, మన వ్యక్తిత్వాన్ని కోల్పోవడం, మన లక్ష్యాలను మరచిపోవడం ఫ్యానిజంకి సంకేతాలు.



**ఫ్యానిజం లక్షణాలు :**
**వ్యక్తిత్వం కోల్పోవడం :** "నేను ఎవరు?" అనే ప్రశ్నకు సమాధానం లేకుండా, "నేను ఫలానా హీరో అభిమాని" అనే గుర్తింపుతో జీవించడం.
**లక్ష్యాలు మరిచిపోవడం :** చదువు, ఉద్యోగం, కుటుంబ బాధ్యతలన్నీ పక్కన పెట్టి సినిమాలు, సెలెబ్రిటీల కదలికల కోసం జీవితాన్ని పణంగా పెట్టడం.
**అనుకరణ జీవితం :** డైలాగులు, డ్రెస్సింగ్, ప్రవర్తన.. అన్నీ కాపీ పేస్ట్.
**ఆరోగ్యంపై ప్రభావం :** నిద్రలేకుండా వీడియోలు చూడటం, వేళాపాళా లేకుండా వేచిచూడటం – శారీరక, మానసిక ఆరోగ్యాన్ని బలహీన పరుస్తున్నాయి.

**విదేశాల్లో అభిమాన సంస్కృతి ఎలా ఉంది? :**
న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, అమెరికా వంటి దేశాల్లో అభిమానులు సెలెబ్రిటీలను మితంగా ఆదరిస్తారు. వాళ్లకు అభిమానం అనేది వ్యక్తిగత అనుభవంగా ఉంటుంది, జీవిత లక్ష్యంగా కాదు. అక్కడ హీరోలు దేవుళ్లవారిగా కాదు – ప్రజల మిత్రుల్లా ఉంటారు. మన దేశంలో అయితే హీరోల రీల్ జీవితాన్ని చూసి మన రియల్ జీవితాన్ని బలికించుకుంటున్నాం.

## ఎడిటోరియల్

**మీ జీవితానికి – మీరు హీరో! :**
– ఒకరిని చూస్తూ ఊగిపోవడం కంటే, "నేను నా జీవితానికి ఏం చేస్తున్నాను?" అనే ప్రశ్నను మనం మనస్ఫూర్తిగా వేయాలి.
– వాళ్లు ప్రయత్నించారు – క్రికెటర్లు అయ్యారు. నటులు అయ్యారు. నాయకులు అయ్యారు.
– మీరు కూడా ప్రయత్నిస్తే – మీరు కూడా ఎదగవచ్చు. మీరు కూడా హీరోలే అవవచ్చు!
– అభిమానం ఒక మార్గదర్శకంగా ఉండాలి. అది గుడ్డిగా కాకుండా, జ్ఞానంతో, స్పష్టతతో ఉండాలి.
– సెలబ్రిటీలా కాకుండా – మీ ప్రతిభను మీరు అభిమించండి. మీ లక్ష్యాల కోసం శ్రమించండి. మీ కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తు కోసం మేటి వ్యక్తిగా మారండి.

యువత మారితేనే – దేశం మారుతుంది :
జీవితాన్ని గౌరవించండి. సెలెబ్రిటీలను చూసి స్ఫూర్తి పొందండి, కానీ వారిని ఉక్కిరిబిక్కిరి చేసే స్థాయిలో పిచ్చి అభిమానం చూపకండి. మీరు మీ జీవితంలో హీరో అవ్వాలంటే – మీ ఆలోచనలు, కృషి, క్రమశిక్షణే మీకు మార్గదర్శకాలు కావాలి.

అభిమానం తెలివిగా ఉండాలి – పిచ్చిగా కాదు!



– జి. అజయ్ కుమార్

## జనవాణికి ప్రజల నుంచి విశేష స్పందన

**- 25కి పైగా సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు**
**- సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం : రెడ్డి అప్పల నాయుడు**



**మంగళగిరి, జూన్ 5 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** జనసేన భరోసా కార్యక్రమం కింద రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న జనవాణీ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. గురువారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం, మంగళగిరిలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను జనసేన నేతల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు, ఉభయగోదావరి కోఆర్డినేటర్ కసిరెడ్డి మధులత, పశ్చిమ గోదావరి సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తాతో కలిసి 25కి పైగా సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అప్పల నాయుడు మాట్లాడుతూ "స్వీకరించిన అర్జీలను సంబంధిత నియోజకవర్గ అధికారులకు పంపించి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటాం. జనవాణీ ద్వారా ప్రజల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతున్నాయి. జనసేన పార్టీ గౌరవ అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ ఆలోచన ప్రజలకు భరోసానిస్తోంది," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మీడియా ఇంచార్జ్ రవి తదితర నాయకులు పాల్గొన్నారు. జనవాణీ ద్వారా ప్రభుత్వం ఎదురుచూస్తున్న ప్రజా సమస్యలపై సమర్థవంతమైన స్పందన సాధ్యమవుతోందని పార్టీ నేతలు భావిస్తున్నారు.

# చెట్లతోనే మానవళి మనుగడ

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**
**- హరితాంధ్ర ప్రదేశ్ కోసం కోటి మొక్కలు నాటుతున్నాం**
**- ఏపీలో 2047 నాటికి 50 శాతం పచ్చదనమే లక్ష్యం**
**- నాటిన మొక్కల పరిరక్షణ బాధ్యత అందరిదీ...**
**- చెట్లు తొలగిస్తే కఠిన చర్యలు**
**- మంత్రి సవిత హెచ్చరిక**



**పోరంకి, జూన్ 5 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** చెట్లతోనే మానవళి మనుగడ సాధ్యమని, హరితాంధ్ర ప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటుతున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం, వన మహోత్సవం సందర్భంగా గురువారం పోరంకిలో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఇంటి నుంచే ప్రారంభం కావాలన్నారు. ప్లాస్టిక్ వినియోగానికి అందరూ దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పచ్చని చెట్టుతోనే మానవాళి మనుగడ సాధ్యమని స్పష్టంచేశారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచి హరితాంధ్ర ప్రదేశ్ ఆవిష్కరణకు, పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీనిలో భాగంగా ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పండగలా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పచ్చదనం 30.5 శాతం ఉందన్నారు. ప్రతి ఏటా రాష్ట్రంలో పచ్చదనం 1.50 శాతం పెంచేలా సీఎం చంద్రబాబు ప్రణాళికలు రూపొందించారన్నారు. 2033 నాటికి 37 శాతం, 2047 నాటికి 50 శాతానికి పచ్చదనం పెంచేలా లక్ష్యంగా నిర్ణయించారన్నారు. నాటే ప్రతి మొక్కకూ జియో ట్యాగింగ్ చేస్తున్నట్లు వెల్లడించారరు. మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించే బాధ్యత కూడా అందరూ తీసుకోవాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీస్తోందన్నారు. రాజధాని అమరావతి, పోలవరం పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయన్నారు. అదే సమయంలో పచ్చదనం పెంపుదలకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు.

**చెట్లు తొలగిస్తే కఠిన చర్యలు :**
రోడ్డుకిరువైపులా, కాలువ గట్లపై ఉన్న చెట్లను తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత హెచ్చరించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంపుదలకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. పర్యావరణానికి నష్టం కలిగేలా వ్యవహరిస్తే సహించేది లేదని స్పష్టంచేశారు. చెట్ల పెంపకం బాధ్యత అందరిదన్నారు. ప్రతి ఇంటి ముందు, శుభ కార్యానికీ మొక్కలు నాటేలా అందరూ ముందుకు రావాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

**చెట్లు తొలగించిన జగన్ :**
మనిషికి ప్రాణావాయువు అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడే చెట్ల పెంపకం కోసం సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధిక ప్రాధాన్య మిస్తున్నారని మంత్రి సవిత వెల్లడించారు. 2014–19 సమయంలోనూ సీఎం చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా మొక్కలు నాటించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. జగన్ అందుకు విరుద్ధంగా వ్యవహరించారన్నారు. ప్యాలెస్ దాటి పర్యటనకు వచ్చినప్పుడు గాల్లో తిరిగిన జగన్.. రోడ్డుపై ఉండే చెట్లు తొలగించారని మంత్రి సవిత మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు వీరంకి గురుమూర్తి, ఈశ్వర్, పలువురు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు.. ప్లాస్టిక్ కాలుష్యానికి గుడ్బై చెప్పాలి

**పల్లె సింధూర రెడ్డి పిలుపు**



**పుట్టపర్తి, జూన్ 5 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎద్దులకొండ ప్రాంతంలో ఘనంగా మొక్కల నాటుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "చెట్లు మానవ జీవనానికి ప్రాణ వాయువులవంటివి. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉంది. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని పూర్తిగా నివారించాలి. వర్షాల పరిపుష్టికి, శుద్ధ వాయు అందించడంలో చెట్లు కీలకపాత్ర పోషిస్తాయి" అని తెలిపారు. జిల్లా కలెక్టర్ చేతన్ మాట్లాడుతూ, "ప్రతి ఒక్క పౌరుడు పర్యావరణ పరిరక్షణ పట్ల జాగ్రత్తగా ఉండాలి. ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకోవాలి. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని ప్రతిజ్ఞ తీసుకోవాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ, డీఎస్పీ విజయ్ కుమార్, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, అటవీ శాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం, సత్యసాయి సేవాదళ్ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వందల సంఖ్యలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ఉదాహరణగా నిలిచారు. ఈ పర్యావరణ దినోత్సవాన్ని నెమలించుకునే సందర్భంలో చెట్ల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది.

## మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**వన మహోత్సవంలో మొక్కలు నాటిన మంత్రి రామానాయుడు**



**పాలకొల్లు, జూన్ 5 (జనస్వరం) :** సీఎం చంద్రబాబు ఇచ్చిన పిలుపులో భాగంగా మానవ మనుగడ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మంత్రి డా.నిమ్మల రామానాయుడు అన్నారు. గురువారం పట్టణంలోని చంద్ర బాబు నాయుడు మున్సిపల్ ఉద్యానవనంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో కూటమి నాయకులు, మహిళలతో కలిసి మంత్రి నిమ్మల రామానాయుడు మొక్కలు నాటారు. ముందుగా రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిజ్ఞను చదివి, అందరితో చేయించారు. ఈ సందర్భంగా మంత్రి రామా నాయుడు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా, హరితాంధ్రప్రదేశ్‌గా తీసుకువెళ్లేం దుకు రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటడంతో పాటు, ప్లాస్టిక్ నివారణా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్రం పచ్చగా, సుభిక్షంగా ఉంటే జగన్ చూసి ఓర్చుకోలేదని, గత ఐదేళ్ల విధ్వంస పాలనలో మొక్కలు, చెట్లను నరకడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మొక్క లు నాటేందుకు జగనన్న పచ్చ తోరణం పేరు పెట్టి, ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో వెళ్తుంటే రోడ్లపై చెట్లను నరికేసేవారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొక్కలు పెంపకానికి, అడవుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో కొండలమీద సైతం మొక్కల పెంపకానికి హెలికాప్టర్లతో విత్తనాలు చల్లినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా మెలగడంతో పాటు కాలుష్యాన్ని నిర్మూలించేందుకు కృషి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం డ్రోన్ల సాంకేతికత ద్వారా విత్తనాలు చల్లి, మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. ఎప్పుడూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు గురించి ఆలోచించే సీఎం చంద్రబాబు పచ్చదనంపై ప్రత్యేక దృష్టి పెట్టారని, రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలి, భావితరాలకు చక్కటి పర్యావరణం అందించాలనే లక్ష్యంతో వన మహోత్సవ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, కూటమి నాయకులు బోనం చినబాబు, తులా రామలింగేశ్వరరావు, శిదగం సురేంద్ర, ఉన్నమట్ల కపర్ది, ఉన్నమట్ల ప్రేమ్ కుమార్, బిరుదుకోట శేఖర్, మల్లంపల్లి పకీర్ బాబు, బిట్టా లక్ష్మీనారాయణ, విన్నకోట గోపి, గాదె వెంకన్న, బందెల భాస్కరరావు, పొట్నూరి అప్పన్న, బాలి ఏడుకొండలు, తమ్మి నీడి సత్యనారాయణ, శ్రీఖాకొల్లు వెంకన్న, చినిమిల్లి గణపతి, తదితరులు పాల్గొన్నారు.

## పెదపాడు గ్రంథాలయంలో పర్యావరణ దినోత్సవ వేడుకలు

**- అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్రపై విద్యార్థులకు వివరణ**
**- చెట్లు నాటి పర్యావరణం పరిరక్షణపై అవగాహన**






**పెదపాడు, జూన్ 5 (జనస్వరం) :** పెదపాడు శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో గురువారం 33వ రోజు కార్యక్రమాలు అర్థవంతంగా కొనసాగాయి. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, దేశభక్తి ప్రేరణతో కూడిన అంశాలపై ఆసక్తికరమైన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ డి. రేణుక ఎల్లమ్మ "మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు" జీవిత చరిత్రను విద్యార్థులకు వివరిస్తూ, ఆయన 04 జులై 1897న జన్మించి, 07 మే 1924న వీరమరణం పొందారని తెలిపారు. భారత స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రలో అల్లూరి స్థానం అప్రతిహతమైనదని, తక్కువ వయసులోనే సాయుధ పోరాటానికి దిగిన ఆయన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఢీకొని గిరిజనుల హక్కుల కోసం పోరా డారని వివరించారు. అల్లూరి స్వగ్రామమైన లిలిమోగల్లు (పాలకోడేరు మండలం)లిలిలో దేశంలోనే తొలి విగ్రహం ఏర్పాటయ్యిందని తెలిపారు. అనంతరం నరిశేపల్లి లక్ష్మీనారాయణ రచించిన "మాట లు నేర్చిన చిలుక" పుస్తకంలోని "మానవసేవే మాధవసేవ", "ఆశల పల్లకి" వంటి నీతి కథలను రిసోర్స్ పర్సన్లు అట్లూరి సతీష్ కుమార్ మరియు కుమారి నీలాద్రి నాగ పావని చదివి వినిపించారు. విద్యార్థులు కథలను చదివి, సమీక్షించి, పాఠాలు గ్రహించేలా నిర్వహించిన ఈ ఉపన్యాసాలు శిబిరానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి దుగ్గిపోగు జాన్ బాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "ధర్మో రక్షతి రక్షితః.. వృక్షో రక్షతి రక్షితః" అని శ్లోకాన్ని ఉదహరిస్తూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. చెట్లు నాటి వాటిని సంరక్షించే బాధ్యత మనందరిదని, ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. తరువాత విద్యార్థులతో కలిసి గ్రంథాలయ ప్రాంగణంలో చెట్లు నాటి పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 45 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానంతరం విద్యార్థులకు స్వల్పాహారం (స్నాక్స్) అందజేశారు. ఈ శిబిరాన్ని గ్రంథాలయ అధికారి దుగ్గిపోగు జాన్ బాబు పర్యవేక్షించారు. విద్యార్థుల చైతన్యం, నైతికత, పర్యావరణ గౌరవం పెంపొందించేలా కొనసాగుతున్న ఈ శిబిరం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది.

# చారిత్రక సజీవ సాక్ష్యాలతో భక్తులను అలరిస్తున్న గండి క్షేత్రం

**పులివెందుల, జూన్ 5 (జనస్వరం) :** ఒకవైపు ప్రకృతి రమణీయత మరొకవైపు ప్రకృతి వారసత్వ సంపదను వనికి పుచ్చుకున్న పర్వత శ్రేణులు, ఈ రెండింటి మధ్య గల గల పారే పాపాగ్ని నది. ఇలా ప్రాచీన కాలం నుంచి చారిత్రక సజీవ సాక్షాలతో గండి క్షేత్రం భక్తులను అలరిస్తోంది. కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలం మారెళ్ళ మడక పంచాయతీ పరిధిలో గండి క్షేత్రం వెలసి ఉంది. ఇక్కడ వెలసిన వీరాంజనేయ స్వామి తరతరాలుగా భక్తుల నీరాజనాలు అందుకుంటున్నారు. ఏటా శ్రావణ మాసాలలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించను అనవాయితీ ఈ ఉత్సవాలకు స్థానికం గానే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి లక్షలాది నుంది భక్తులు చొప్పున విచ్చేసి మొక్కులు తీర్చుకుంటారు.



**ఆలయ చరిత్ర :**
త్రేతాయుగంలో శ్రీరాముడు వనవాసం చేస్తున్న సమయంలో సీతాదేవిని రావణుడు అపహరిస్తాడు. రామలక్ష్మణులు సీతాన్వేషణలో దండకారణ్యం నుండి గండి క్షేత్రం మీదుగా రావడం జరిగినట్లు స్థల పురాణం చెబుతోంది. అప్పటికి గండి క్షేత్రంగా ప్రసిద్ధి గాంచిన గండి క్షేత్రంలో వాయుదేవుడు తపస్సు చేసుకునేవాడు. ఆయన రామలక్ష్మణులకు ఆహ్వానం వలికి తమ అతిధ్యం స్వీకరించమని వేడుకొనగా, రావణవధ అనంతరం తిరుగు ప్రయాణంలో నీ కోరిక తీరుస్తానని రాముడు వాగ్దానం చేసినట్లు చరిత్ర చెబుతోంది. రావణుడిని సంహరించిన తరువాత శ్రీరాముడు అయోధ్యకు తిరిగి వస్తున్నప్పుడు అంజనే యుడి తండ్రి వాయుదేవుడు రెండు కొండలకు బంగారు తోరణం నిర్మించి శ్రీరామచంద్రుడికి స్వాగతం పలికినట్లు కథ వాడుకలో ఉంది. శ్రీరామచంద్రుడు ఆ రాత్రికి అక్కడే బస చేసినట్లు తెలుస్తోంది. శ్రీరాముడు అక్కడి ప్రకృతి సౌందర్యానికి ముగ్ధుడై సీతాన్వేషు మొదలుగా రావణాసురుడిపై తన విజయానికి మూల కారణమైన వీరాంజనేయుని తన బాణవు కొనతో చిత్రించాడు. చిత్రం చివరి దశలో లక్ష్మణుడు వచ్చి కాలహరణం సంగతి గుర్తు చేయగా తొందరలో శ్రీరాముడు అంజనేయుని చిత్రం ఎడమచేతి చిటికన వేలును విడచేయకుండా వెళ్లారు. చిత్ర రూపమే నేటికీ వీరాంజ నేయస్వామి విగ్రహంగా భక్తులకు దర్శనమిస్తోంది.

**బంగారు తోరణం విశిష్టత :**



గండిక్షేతంలో శ్రీరామచంద్రుడికి స్వాగతం పలికేందుకు నాయదేవుడు ఏర్పాటు చేసిన బంగారు. కోరణాన్ని అప్పటి దత్త మండలాలకు కలెక్టరుగా ఉన్న థామస్ మున్రోకు కనిపించింది. జంగారు. తోరణాన్ని చూసినవారు ఆరు నెలల్లో మరణిస్తారని కథ వాడుకలో ఉంది. ఈ క్రమంలో మరణం కూడా ఆరు నెలల్లో జరిగినట్లు నమ్మశక్యం కాని ఈ విషయం వైఎస్సార్ కడప జిల్లా గెజిల్లో ఉంది.

**దర్శనీయ స్థలు :**
గండిక్షేత్రం సమీపంలో పావురాల గుట్ట, నామాల గుండు, శివాలయం, శనేశ్వరాలయం, భూమ నంద ఆశ్రమం దర్శనీయ స్థలాలుగా పేరుగాంచాయి. భూమనందాశ్రమం ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతోంది. ఇక్కడ వెలసిన పాపాగ్ని నదిని భక్తులు వరము పవిత్రంగా భావిస్తారు. అక్కడ స్నాన మాచరిస్తే తొలగుతాయని భక్తుల నమ్మకం. గండి క్షేత్రానికి ప్రతి శనివారంతో పాటు శ్రావణ మాసంలో భక్తులు విశేష సంఖ్యలో అక్కడకు వచ్చి వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకుని మొక్కలు తీర్చుకుంటారు.

## శివ మల్లేష్ అకాల మరణం.. జనసేన పార్టీ శ్రేణుల్లో విషాదం

- కుటుంబానికి త్వరలో 5 లక్షల ప్రమాద బీమా
- గోపే లక్ష్మీనారాయణ భరోసా



**దేవరకద్ర, జూన్ 5 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** నియోజకవర్గంలోని వెంకటాయపల్లి గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్త శివ మల్లేష్ బుధవారం విధిగా కరెంట్ షాక్‌కు గురై మృతి చెందారు. ఈ ఘటనతో జనసేన శ్రేణుల్లో తీవ్ర విషాదం అలుముకుంది. విషయం తెలుసుకున్న దేవరకద్ర నియోజకవర్గ జనసేన నాయకులు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా యువజన విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గోపే లక్ష్మీనారాయణ మల్లేష్ కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. ప్రమాదం జరిగిన పరిస్థితులను కుటుంబ సభ్యుల నుండి తెలుసుకొని, మల్లేష్ పార్టీకి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "జనసేన పార్టీ తరఫున క్రమశిక్షణతో పనిచేసిన శివ మల్లేష్ మరణం పార్టీకి తీరని లోటు. వారి కుటుంబానికి పార్టీ తరపున త్వరలోనే రూ. 5 లక్షల ప్రమాద భీమా అందజేస్తాం. జనసేన పార్టీ ఎల్లప్పుడూ మీ కుటుంబానికి అండగా నిలుస్తుంది," అని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో భూత్పూర్ మండల జనసేన నాయకుడు చంద్రశేఖర్, కొత్తకోట మండల నాయకుడు శ్యామ్, వెంకటాయపల్లి గ్రామం నుంచి పలువురు జనసైనికులు పాల్గొన్నారు. ఈ ఘటనకు పార్టీ శ్రేణులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, మల్లేష్ కుటుంబానికి సంఘీభావం ప్రకటించాయి.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత




**పులివెందుల, జూన్ 5 (జనస్వరం) :** పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని మున్సిపల్ కమిషనర్ రాముడు పేర్కొన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని స్టేజ్ హౌస్ కమిటీ మెంబర్ మహబూబ్ బాషా, టీఎన్‌టీయూసీ అధికార ప్రతినిధి నల్ల గారి భాస్కర్ రెడ్డిల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ రాములు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. కనీసం మూడు లేదా నాలుగు సంవత్సరాల పాటు కంటికి రెప్పలా కాపాడుకుంటే అవి చెట్లుగా అవతరిస్తాయన్నారు. వృక్ష సంపద పుష్కలంగా ఉంటే బహుళ ప్రయోజనాలు సిద్ధిస్తాయన్నారు. వర్షాలు కూడా సమృద్ధిగా కురుస్తాయని తద్వారా వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తులు సాగు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. భావితరాల వారికి చక్కటి వాతావరణం అందించిన వారమవుతామన్నారు. అరుదైన మన వృక్ష సంపదను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బివి ప్రసాద్ సచివాలయ సిబ్బంది ఆర్పీలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సురేష్ కుటుంబానికి డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి పరామర్శ



**పులివెందుల, జూన్ 5 (జనస్వరం) :** పట్టణంలోని నగరిగుట్ట పట్టణ ప్రాథమిక వైద్యాశాలలో విధులు నిర్వహిస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ కుటుంబాన్ని రామతులసమ్మ ఆసుపత్రి ప్రముఖ చిన్న పిల్లల డాక్టర్ రవీంద్ర నాథ్ రెడ్డి గురువారం పరామర్శించారు. ఈ మధ్య కాలంలో సురేష్ కుమార్తె చిన్నారి నేసే మౌనిక ఆకస్మిక మరణం చెందడం ఆమె నేత్రాలు దానం చేయడం జరిగింది. చిన్నారి మృతి పట్ల డాక్టర్ రవీంద్ర నాథ్ రెడ్డి సంతాపం తెలిపి సురేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. పుట్టెడు దుఃఖంలోనూ మరణించిన వెంటనే స్పందించి నేత్రదానం చేయడం అభినందనీయమని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లపురెడ్డి పల్లి ప్రాథమిక వైద్యాశాల ల్యాబ్ టెక్నీషియన్ నరేష్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి సేవలో బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, జూన్ 5 (జనస్వరం) :** తిరుమల శ్రీవారిని శేరిలింగంపల్లి నియోజకవర్గం యువ నేత, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్ రవీందర్ యాదవ్ దర్శించుకున్నారు. గురువారం వేకువ జామున వీఐపీ బ్రేక్ దర్శనంలో తిరుమల శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ పాలనపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని వెల్లడిం చారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రేవంత్ విఫలం అయ్యారు అని తెలిపారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెట్టిందని చెప్పారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా కేటీఆర్ చేసి చూపించారని తెలిపారు. కేటీఆర్ కృషితో ఐటీకి కేరాఫ్‌గా హైదరాబాద్ మారింద న్నారు. దాన్ని కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందన్నారు. రేవంత్ సర్కార్ అభి వృద్ధి చేయడం మరిచి.. పర్సెంటేజ్‌లపై పడ్డారని ఆరోపించారు. ప్రతి పనికి కమిషన్ పేరుతో వేది స్తున్నారని ప్రజలు బహిరంగంగా చెప్పుకుంటున్నారని వెల్లడించారు. ప్రతి రంగాన్ని కుదెలు చేశా రని విమర్శలు గుపించారు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం అయిందన్నారు. రైతులను, పింఛన్ దారులను, బీసీలతో పాటు సబ్బండ వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ వెంటనే రాష్ట్ర ప్రజలకి క్షమాపణ లు చెప్పాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ సర్కార్ పోయి.. బీఆర్ఎస్ సర్కార్ రావాలని బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ తిరుమల శ్రీవారిని మొక్కుకున్నట్లు వెల్లడిం చారు. వచ్చే ప్రతి ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి రాబోతుందని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## పాలకొల్లులో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**పాలకొల్లు, జూన్ 5 (జనస్వరం) :** పట్టణ పరిధిలో గల జీవీఎస్‌వీఆర్ఎం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో గురువారం అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవానీప్రసాద్ రాయపూడి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ జీవరాశుల జీవితాన్ని ప్రభావితం చేయు అన్ని ప్రభావాలను కలిపి పర్యావరణం అంటారని, ఇందులో జీవులు, గాలి, నీరు, వాతావరణం, సంస్కృతి. సామాజిక, ఆర్థిక, రాజకీయ విషయాలు కలిపి ఉంటాయని విద్యార్థులకు వివరించారు. 1972లో స్టాక్ హెూమ్‌లో జరిగిన పర్యావరణ సదస్సు సిఫార్సు అనుసరించి ప్రతి సంవత్సరం జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినంగా జరుపుకుంటామని చెప్పారు. మనిషి తన కార్యక్రమాల ద్వారా పర్యావరణానికి ఎంతో నష్టం కలుగ చేస్తున్నాడని, ఇది కేవలం మనుషులకే కాక అన్ని జీవులకు హానికరం కాబట్టి మానవుడు ముందే మేలుకోవాలని, జాగ్రత్తలు పాటించి పర్యావరణాన్ని రక్షించుకోవాలని కోరారు. గాలి నీరు వాతావరణం భూ కాలుష్యం జరగకుండా చూసుకోవాలని సూచించారు. భూమిని పరిశోధన చేసే రసాయని ఎరువులు వాడకూడదని, చెట్లు నరకరాదని, ప్లాస్టిక్ సంచులు వినియోగం మానేయాలని తగు జాగ్రత్తలు పాటిస్తే అన్ని జీవరాసులు ఆనందదాయకంగా ఉంటాయని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులతో పకృతి ప్రతిజ్ఞ చేయించి. మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**శేరిలింగంపల్లి, జూన్ 5 (జనస్వరం) :** ప్రపంచం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్, రాము జాజేరావు, నరేష్, హరి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పర్యావరణ దినోత్సవ వేడుకలు



**పులివెందుల జూన్ 5 (జనస్వరం) :** పట్టణ పరిధిలోని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై చిత్రలేఖనం, ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించడానికి మార్గాలు అనే అంశంపైన వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలలో విజేతలకు ఇంచార్జి అసోసియేట్ డీన్ డా.జయమ్మ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా.జయమ్మ ప్లాస్టిక్ కాలుష్యం అంతం చేయడానికి మార్గాలు, ప్లాస్టిక్ కాలుష్య పరిష్కారానికి మొదటి అడుగు ప్లాస్టిక్ వాడకాన్ని ఎలా తగ్గించాలో నేర్చుకోవడం చాల అవసరమని తెలియజేశారు, మన భూమిని పరిశుభ్రమైన ప్రదేశంగా ఉంచడానికి ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి, వ్యర్థాలను సరిగ్గా రీసైక్లింగ్, పునర్వినియోగం పద్ధతులను ఉపయోగించి కాలుష్యాన్ని తగించవచ్చు అని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.రాజేష్, ఇ.ఆర్ నజ్మా హఫీజా, డా.జాకిర్ బాషా, ఇ.ఆర్.యన్వి. సుబ్బారెడ్డి, డా.రాజశేఖర్, బి.మాధవీ లత పాల్గొన్నారు. కాలేజీలోని జామున్ ప్లాంటేషన్ ఫీల్డ్‌లో నేరుడు మొక్కలను విద్యార్థుల చేత నాటించారు.

## పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిది

**పోతునూరు శాఖా గ్రంధాలయంలో విద్యార్థులచే ప్రతిజ్ఞ**



**దెందులూరు, జూన్ 5 (జనస్వరం) :** పోతునూరు శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా 30వ రోజు వివిధ స్కూళ్ల నుండి 24 మంది విద్యార్థులు విచ్చేసారు. గురువారం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రంథపాలకులు గురిందపల్లి రాంబాబు విద్యార్థులచేత మొక్కల సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిది అని, మొక్కలు పెంచడంపై యువత భాగస్వామికావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి క్యారం బోర్డ్స్, చదరంగం వంటి ఆటలు విద్యార్థులచే ఆడించారు. తదనంతరం స్నాక్స్ అందించారు.

## బుద్ధ విగ్రహానికి రెండు ఎకరాల భూమి కేటాయించాలి

**బుద్ధ అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ డిమాండ్**



**ముధోల్, జూన్ 5 (జనస్వరం) :** మండలంలోని బోరిగాం గ్రామంలో బుద్ధ విగ్రహానికి రెండు ఎకరాల భూమిని ప్రభుత్వం తక్షణమే కేటాయించి పునఃప్రతిష్ట చేయాలని బుద్ధ అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు హస్దే దేవిదాస్ మాట్లాడుతూ, బుద్ధ విగ్రహాన్ని తొలగించి, బుద్ధయాయులపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలని కోరారు. "భారత ప్రధాని బుద్ధుడి దేశం నుంచి వచ్చానని గర్వంగా చెబుతున్నారు. కానీ మన దేశంలో బుద్ధుని అవమానిస్తున్నారని" మండిపడ్డారు. "మాల ప్రజలు ఊరి బయట ఉండాలని, బుద్ధ విగ్రహం స్థాపనకు అనుమతి లేదని చెప్పడం దారుణం. ఇది కుల వివక్షకు నిదర్శనం. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించి కుల నిర్మూలన కమిటీ నియమించాలి," అని అన్నారు. బుద్ధ అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భైంసాలో 11వ రోజు రిలే నిరాహార దీక్ష కొనసాగుతోంది. ఇప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం వల్ల బుద్ధ, అంబేద్కర్ అనుచరుల్లో తీవ్ర ఆవేదన నెలకొంది. కమిటీ అడ్వైజర్ జంగ్మె గిరిధర్ మాట్లాడుతూ, "బోరిగాం గ్రామంలో కావాలనే బుద్ధ విగ్రహాన్ని తొలగించారు. గ్రామంలో ఇప్పటికీ కుల వివక్ష కొనసాగుతోంది. దాడులకు పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి" అని కోరారు. అడ్వైజర్ గాడ్పాలె ప్రభాకర్ మాట్లాడుతూ, "అంతర్జాతీయ బౌద్ధ పూర్ణిమ రోజునే బుద్ధ విగ్రహం తొలగించడం తగదు. ఇది బుద్ధుడిపై అవమానం. అదే ప్రభుత్వం హనుమాన్ విగ్రహాన్ని మట్టిలో ఉన్నా తొలగించకుండా ఉండగా బుద్ధ విగ్రహాన్ని ఎందుకు తొలగించారు?" అని ప్రశ్నించారు. విగ్రహాన్ని తొలగించేందుకు అధికారులకు ఇచ్చిన అనుమతి పత్రం బహిరంగంగా చూపించాలని డిమాండ్ చేశారు. భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాగ్మారే అబ్బారావు మాట్లాడుతూ, "స్వాతంత్రం వచ్చిన 75 ఏళ్లు గడిచినా ప్రజల మనస్సులు మాత్రం ఇంకా స్వేచ్ఛ పొందలేదు. బుద్ధుడు మహారాజ కుమారుడు. అలాంటి బుద్ధుడి విగ్రహాన్ని తొలగించడం దారుణం. ప్రపంచ దేశాలు బుద్ధ సిద్ధాంతాలను పాటిస్తుంటే, మన దేశంలో బుద్ధుడికి అవమానం కలిగించడం సిగ్గు చేటు" అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది బుద్ధ, అంబేద్కర్ అనుచరులు పాల్గొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# మైండ్‌ఫుల్ మార్నింగ్స్ కోసం టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ చొరవ

- పర్యావరణ అనుకూల చొరవతో వినూత్న కార్యక్రమం..
- టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ పర్యావరణానికి అనుకూలమైన "మైండ్‌ఫుల్ మార్నింగ్స్"కు మార్గం వేసింది



**హైదరాబాద్, జూన్ 5 (జనస్వరం) :** సృజనాత్మకతను సామాజిక బాధ్యతతో మిళితం చేస్తూ, టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ ఆధ్వర్యంలో ఓ వినూత్నమైన, ఉపకరమైన పర్యావరణ ప్రచారానికి శ్రీకారం చుట్టింది. మహావీర్ హాస్పిటల్‌తో కలిసి చేస్తున్న ఈ చొరవ ప్రతీ రోజు ప్రారంభాన్ని పచ్చదనంతో ప్రారంభించేలా ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, మసాబ్ ట్యాంక్‌లోని మహావీర్ హాస్పిటల్ దంత విభాగం ద్వారా పర్యావరణహితమైన బాంబూ (వెదురు) టూత్‌బ్రష్‌లు, దీనిపైన అవగాహన కల్పించే సమాచార కరపత్రాలను రోగులు, సందర్శకులకు పంపిణీ చేయనున్నారు. ఈ ప్రయత్నం ద్వారా ప్రతి ఉదయాన్ని 'మైండ్‌ఫుల్ మార్నింగ్'గా మలచుకునేలా ప్రజలకు చైతన్యం కల్పించడమే లక్ష్యం. టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ ఆధ్వర్యంలో పొందించి ప్రారంభించబడి, మహావీర్ హాస్పిటల్ సహకారంతో విజయవంతంగా అమలుపర్చుతున్న ఈ ప్రచారం., "ప్రతి సంవత్సరం లక్షలాది మంది వినియోగిస్తున్న ప్లాస్టిక్ టూత్ బ్రష్‌లు లోతట్టు ప్రాంతాలు సహా మహాసముద్రాలలోకి చేరుతున్నందున పర్యావరణంపై వాటి హానికరమైన ప్రభావాన్ని హైలైట్ చేయడమే" లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో బయోడిగ్రేడబుల్ వెదురు బ్రష్‌లు స్థిరమైనవే కాకుండా ఆరోగ్యకరమైన చిరునవ్వు చిరునామాగా నిలుస్తూ పచ్చని భూమి కోసం సురక్షితమైవిగా పని చేస్తాయి. "టెంపెస్ట్‌లో సృజనాత్మకత, మార్పుకు ప్రేరేపించే శక్తి ఉందని విశ్వసిస్తున్నాం. ఈ ఆలోచన కేవలం దంత ఆరోగ్యానికే కాకుండా, పర్యావరణ ఆరోగ్యం, పరిశుభ్రతకీ సైతం సంబంధించింది" అని టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రేఖా ఒస్వాల్ తెలిపారు. ఇది టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ ఆధ్వర్యంలో ఈ ఏడాది చేపట్టిన "Go Mad for Good" అనే థీమ్‌లో భాగంగా రూపొందించిన పలు సామాజిక కార్యక్రమాల్లో ఒకటి. 27 ఏళ్ల అనుభవం కలిగిన ఈ ప్రకటన సంస్థ, వ్యాపారం కోసం మాత్రమే కాకుండా సమాజంలో మంచి మార్పు కోసం ప్రకటనల శక్తిని ఉపయోగించాలనే లక్ష్యంతో ముందుకెళ్తోంది.

## పేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవం




**చిలకలూరిపేట, జూన్ 5 (జనస్వరం) :** పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వన మహో త్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరి బాబు, డిఈ రహీం, కౌన్సిలర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. పట్టణాన్ని పచ్చ దనంతో నింపాలనే లక్ష్యంతో, మున్సిపల్ బృందం పట్టణంలోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటింది. ఈ వన మహోత్సవంలో ప్రజా ప్రతినిధులు స్వయంగా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు. పట్టణ ప్రజలందరూ మొక్కలు నాటడం, వాటిని పరిరక్షించడం ద్వారా పచ్చని నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా అధికారులు పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి మొక్కల పెంపకం అత్యవసరమని వారు తెలిపారు.

## జేడీసీసీ బ్యాంక్ చైర్మన్ మక్కెనకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

**- రైతులకు సహకారం అందించాలని సూచన**

**- పలువురు నేతలు పాల్గొన్న కార్యక్రమం**



**చిలకలూరిపేట, జూన్ 5 (జనస్వరం) :** జేడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా గురువారం ప్రమాణ స్వీకారం చేసిన మక్కెన మల్లికార్జున రావుకి శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "జిల్లాలో రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొ ంటున్నారు. వారికి అండగా నిలిచి, రుణ సదుపాయాలు, ఎరువులు, ఇతర సహాయాలను బ్యాంక్ ద్వారా అందించాలన్నది మా ఆకాంక్ష" అన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడు రమేష్, గడిపూడి దశరథరామయ్య, దొప్పలపూడి అప్పారావు, వాడలమడుగు రవి తదితరులు పాల్గొన్నారు. మక్కెన మల్లికార్జున రావు చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టు కొని పని చేయాలని నేతలు అభిప్రాయపడ్డారు.

## ఏలూరు డీసీసీబీ బ్యాంకు చైర్మన్ గన్ని వీరాంజనేయులుకు శుభాకాంక్షలు

**కొల్లేటి సంక్షేమ సమితి చైర్మన్ ముంగర ఉమాదేవి అభినందనలు**



**దెందులూరు, జూన్ 5 (జనస్వరం) :** ఏలూరు జిల్లా టీడీపీ అభివృద్ధి, సంక్షేమ రంగంలో విశేష కృషి చేసి, ఏలూరు జిల్లా మొత్తానికీ తెలుగుదేశం కూటమి అనుకూలంగా ఉండేలా పటిష్టంగా పనిచేసిన టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు ఇటీవల డీసీసీబీ బ్యాంకు చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏపీసీఓబీ చైర్మన్‌గా ఎంపిక కావడం గ్రామీణ అభివృద్ధి, కూలీ, కిసాన్ సంక్షేమానికి కొత్త పుంతలు వేసే అవకాశమని భావిస్తున్నారు. కొల్లేటి గ్రామాల అభివృద్ధి బిడ్డగా పేరుగాంచిన, పైడిచింతపాడు గ్రామానికి చెందిన మహిళ నాయకురాలు, కొల్లేటి సంక్షేమ సమితి చైర్మన్ ముంగర ఉమాదేవి ఈ సందర్భంగా గన్ని వీరాంజనేయులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన పట్టు, సుదీర్ఘ అనుభవం ద్వారా ఏలూరు జిల్లాలో ముఖ్యమైన అభివృద్ధి పథకాలు ముందుకు సాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ముంగర ఉమాదేవి, చైర్మన్ గాని గన్ని వీరాంజనేయులు కలిసి ఈ శుభసందర్భంగా అభినందనలు మార్పిడి చేశారు.

## సాయికార్తీక్ సిటీ సెంటర్ యజమాని రావి మురళి మోసాలకు నిరసన

**బాధితుల ఆవేదన**



**చిలకలూరిపేట, జూన్ 5 (జనస్వరం) :** సాయికార్తీక్ సిటీ సెంటర్ యజమాని రావి మురళిపై తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఎన్ఆర్ఐ ముసుగులో చిల్లర వ్యాపా రుల వద్ద నుంచి అప్పు లు తీసుకొని తిరిగి చెల్లించకుండానే తప్పించుకుంటున్నాడని బాధితులు ఆరోపించారు. ఆయన తండ్రి రావి సుధాకర్‌తో కలిసి రూ.8.5 కోట్లకు పైగా అప్పులు తీసుకుని, వాటిని తిరిగిచ్చే విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని చెప్పారు. ఈ విష యంపై బాధితులు కందిమళ్ల అంజిబాబు, వీరయ్య చౌదరి మీడియాతో మాట్లాడుతూ, "రావి మురళి తాగినపుడు వ్యవహారశూన్యంగా మారిపోతాడు. అప్పుల బాధ నుండి తప్పించుకోవడానికే రాజకీయ నాయకులపై అసత్య ఆరోపణలు చేస్తున్నాడు. ప్రత్తిపాటి పుల్లారావుని, టీడీపీని లక్ష్యంగా తీసుకుని మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తూ మమ్మల్ని బలహీనపరిచే ప్రయత్నం చేస్తున్నాడు" అని ఆవేదన వ్యక్తం చేశారు. రావి మురళి – సుధాకర్ కుటుంబంపై ఇప్పటికే జూలై 24, 2024న చిలకలూరిపేట అర్బన్ పోలీస్ స్టేషన్‌లో విచారణ కూడా జరిగినట్లు తెలిపారు. విచారణ సందర్భంగా సుదీర్ఘంగా బాకీ వివరాల ను పోలీసులు నమోదు చేసి, సాయంత్రం సంతకం చేయాలని కోరినా, వారు హాజరు కాకుండా పరారయ్యారని బాధితులు పేర్కొన్నారు. అంతేగాక, బాధితులందరూ టీడీపీ కార్యకర్తలేనని, పార్టీ కి కష్టకాలంలో తోడుగా నిలిచినవారేనని తెలిపారు. ఇప్పుడు పార్టీ సభ్యుడే పార్టీకి చెడ్డ పేరు తీసు కొస్తుండటం బాధాకరమని ఆవేదన వ్యక్తమయ్యింది. "మేము బాకీ కోసం పోరాడుతున్నాము. కానీ ప్రతిగా మమ్మల్ని రాజకీయంగా, వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుంటూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడు రావి మురళి. ఇది తగదని జనాలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం ఆపాలని" బాధితులు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి ఆలయ శంకుస్థాపన మహోత్సవం

**పాల్గొన్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్**



**చిలకలూరిపేట, జూన్ 5 (జనస్వరం) :** నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి నూతన ఆలయ శంకుస్థాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ శుభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆహ్వానితులైన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పాల్గొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "భక్తుల విశ్వాసం, ప్రజల సహకారంతో గణపవరం గ్రామంలో అయ్యప్ప స్వామి ఆలయం నిర్మాణం ప్రారంభం కావడం ఆనందకరమైన విషయం. ఇది గ్రామాభివృద్ధికి, భక్తి పరంగా మహత్తర సంఘటన. ఇటువంటి ఆలయాల నిర్మాణం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధ్యక్షులు మండలనేని వెంకటేశ్వర్లు, గురుస్వామి తులం పూర్ణచంద్రరావు, కాట్రూ శ్రీనివాసరావు, గడిపూడి దశరథరామయ్య, మాదినేని చంద్రమౌళి, కెల్లంపల్లి రెడ్డియ్య మాస్టర్, సిద్దు హనుమంతరావు, అధికారి వెంకటేష్, చక్రవరం శివరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రాంతీయ భక్తులు పెద్దఎత్తున హాజరై శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు.

# మెగా డీఎస్సీ నిర్వహణ కూటమిప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం

**- నిరుద్యోగులకు న్యాయంచేస్తామన్న వాగ్దానాన్ని సాధ్యం చేసిన ఘనత చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లదే**

**- మంత్రి లోకేశ్ దూరదృష్టి, ప్రణాళికతో ఆగస్ట్ నాటికి విధుల్లో చేరనున్న 16,347 మంది కొత్త ఉపాధ్యాయులు**

**- మాజీమంత్రి ప్రత్తిపాటి**



**చిలకలూరిపేట, జూన్ 5 (జనస్వరం) :** ఏళ్ల తరబడి అమలుకు నోచుకోని మెగా డీఎస్సీ నిర్వహణకు మార్గం సుగమమైంది. కూటమిపార్టీల ఎన్నికల హామీ ఆచరణ సాధ్యం కానుంది. ఉపాధ్యాయ అర్హత పరీక్షలకు సన్నద్ధమవుతున్న లక్షలాది నిరుద్యోగుల కలలు సాకారం కానున్నాయి. నేడు జరిగే మెగా డీఎస్సీ ఆన్ లైన్ పరీక్ష నిర్వహణకు అధికారయంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. ఉపాధ్యాయ పోస్టులైన ఎస్జీటీ, పీఈటీ, స్కూల్ అసిస్టెంట్, టీజీటీ, పీజీటీ సహా మొత్తం 16,347 పోస్టుల భర్తీకి కీలకమైన ఆన్ లైన్ పరీక్షలకు పాఠశాల విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ నెల 6 నుంచి వచ్చేనెల 6 వరకు ఏపీ డీఎస్సీ 2025 జరగనున్న అన్నిపరీక్షలు సక్రమంగా సకాలంలో నిర్వహించి, ఆగస్ట్ రెండో వారానికల్లా కొత్త టీచర్లకు నియామకపత్రాలు అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నియామక ప్రక్రియకు సబంధించి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3,53,598 మంది అభ్యర్థులు.. మొత్తం 5.67 దరఖాస్తులు సమర్పించినట్టు ఇప్పటికే పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. ఎన్నాళ్లుగానో పరీక్షలకు సన్నద్ధమవతున్న లక్షలాది అభ్యర్థులు నేడు జరిగే ఆన్ లైన్ పరీక్షను సమర్థవంతంగా పూర్తిచేయాలి. ఒత్తిడి, ఆందోళన లేకుండా ప్రశాంతంగా పరీక్ష పూర్తిచేసి, తర్వాత జరిగే అన్ని పోటీ పరీక్షలను విజయవంతంగా ముగించాలని ఆశిస్తున్నా. విద్యాశాఖ మార్గదర్శకాల ప్రకారం అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకొని, నిబంధనల ప్రకారం పరీక్ష పూర్తిచేయాలి.

**లోకేశ్ ప్రణాళిక.. దూరదృష్టి వల్లే ప్రశాంతంగా మెగా డీఎస్సీ నిర్వహణ :**

తమ ఆశలు.. ఆకాంక్షలు గ్రహించి, వాటిని నిజం చేయడానికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేసిందనే వాస్తవాన్ని డీఎస్సీ అభ్యర్థులు గ్రహించాలి. డీఎస్సీ నిర్వహణకు ఉన్న అడ్డంకులు, ప్రతిబంధకాలను తొలగించేందుకు విద్యార్థి.. ఉపాధ్యాయ సంఘాలతో లోకేశ్ పలుమార్లు చర్చించారు. న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవచూపేలా అధికార యంత్రాంగానికి సరైన దిశానిర్దేశం చేశారు. గత పాలకుల మూర్ఖపు నిర్ణయాలతో గాడితప్పిన రాష్ట్ర విద్యావ్యవస్థను నిలబెట్టేందుకు, విద్యార్థులు.. ఉపాధ్యాయుల ఆలోచనలకు అనుగుణంగా సత్ప్రవర్తన, క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యాబోధనే లక్ష్యంగా మంత్రి లోకేశ్ ఎంతో కృషి చేశారు. రాష్ట్ర విద్యారంగం దేశానికే ఆదర్శంగా నిలిచేలా వినూత్న సంస్కరణలు అమలుచేశారు. పది, ఇంటర్ ఫలితాలు మనమిత్ర యాప్‌లో అందుబాటులోకి తీసుకొచ్చారు. గత ప్రభుత్వం అనాలోచితంగా ఇచ్చిన జీవో 117 కు ప్రత్యామ్నాయ జీవో విడుదల చేయాలని అధికారుల్ని ఆదేశించారు. విద్యాకిట్లపై ప్రభుత్వ చిహ్నాలు,, నాయకుల బొమ్మలకు స్థానం లేకుండా చేశారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పేరిట ఆయన చిత్రం మాత్రమే ముద్రించిన కిట్ల పంపిణీ సకాలంలో పూర్తి చేయాలని మంత్రి లోకేశ్ ఇప్పటికే అధికారులకు సూచించారు. కూటమిప్రభుత్వం విద్యార్థులకు అందించే కిట్లలో పాఠ్యపుస్తకాలు, రాతపుస్తకాలు, నిఘంటువు, వర్క్ బుక్స్, యూనిఫామ్, బెల్టులు, బూట్లు ఉండనున్నాయి. కిట్ల పంపిణీతో పాటు తరగతులు, పాఠశాలల నిర్వహణలో కూడా లోకేశ్ తనదైన ముద్ర వేశారు. విద్యార్థుల ఆలోచనలు, వారి భవిష్యత్ గురించి తప్ప మరే ఆలోచనలవైపు మళ్లకుండా సరికొత్త బోధనకు శ్రీకారం చుట్టనున్నారు. పాఠశాలలు పున: ప్రారంభమయ్యే నాటికి విద్యాకిట్లు అన్నీ విద్యార్థులకు అందించేలా విద్యాశాఖాధికారుల్ని మంత్రి లోకేశ్ అప్రమత్తం చేశారు. ఆగస్ట్‌లో నిర్వహించబోయే వివిధ రాష్ట్రాల విద్యామంత్రుల కాంక్లేవ్ ను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలన్న పట్టుదలతో లోకేశ్, అన్నిశాఖల అధికారులకు ఇప్పటికే కీలకసూచనలు చేయడం జరిగింది." అని మాజీమంత్రి ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

## మానవత్వం చాటుకున్న వసుధా ఫౌండేషన్

**రూ.10 వేల ఆర్థిక సాయం**



**పాలకొల్లు, జూన్ 5 (జనస్వరం) :** పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు మండలం జిన్నూరు గ్రామానికి చెందిన ఉద్దరాజు రాఘవేంద్రరాజు (62) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్య ఖర్చులకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఆయన అనారోగ్య పరిస్థితి తెలిసి వసుదా ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు స్పందించి గురువారం రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. సంబంధిత చెక్కును ఫౌండేషన్ కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు, సొసైటీ మాజీ అధ్యక్షులు పెనుమత్స సుబ్బరాజు చేతుల మీదుగా రాఘవేంద్ర రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ మాజీ అధ్యక్షులు సుబ్బరాజు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేదవారికి వసుధా ఫౌండేషన్ ద్వారా చైర్మన్ మంతెన వెంకట్రామరాజు ఆర్థిక సహాయం అందిస్తూ అనారోగ్య బాధితులు త్వరగా కోలుకునే లాగా కృషి చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న రాఘవేంద్ర రాజుకు కూడా మెరుగైన వైద్య సహాయం అందించేలాగా రూ. 10వేల ఆర్థిక సాయం అందించడం పట్ల సుబ్బరాజు, పెనుమత్స గోపాలకృష్ణరాజు, భూపతి రాజు చిన్నసూరి, రాఘవేంద్ర రాజు కుటుంబ సభ్యులు వసుధ ఫౌండేషన్ చైర్మన్ వెంకట్రామరాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అనారోగ్యంతో వృద్ధుడి ఆత్మహత్య

**పులివెందుల మండలంలో విషాదం**



**పులివెందుల, జూన్ 5 (జనస్వరం) :** నియోజకవర్గంలోని లింగాల మండలంలో ఓ వృద్ధుడు అనా రోగ్యాన్ని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటన గురువారం వెలుగుచూసింది. లింగాల మండలానికి చెందిన తాతిరెడ్డిపల్లె గ్రామ నివాసి గురువిరెడ్డి శివారెడ్డి (60) తెల్లవారుజామున తన ఇంటిలో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. బంధువుల కథనం ప్రకారం, శివారెడ్డి జీవితం లో వరుసగా ఎదురైన కుటుంబ విషాదాలు, ఒంటరితనంతో పాటు ఇటీవల ఎదురైన ఆరోగ్య సమ స్యలే అతడి ఆత్మహత్యకు కారణమని భావిస్తున్నారు. దాదాపు 15 సంవత్సరాల క్రితం శివారెడ్డి భార్య రోడ్డు ప్రమాదంలో మరణించింది. కొద్ది సంవత్సరాల తర్వాత కొడుకుకు పెళ్లి చేసేందుకు శివారెడ్డి ప్రయత్నించాడు. అయితే వివాహం జరిగిన కొద్దీ రోజులకే కొడుకు విషం తీసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కూతురిని వివాహానంతరం ముదిగుబ్బ మండలంలోని దొరిగిల్లు గ్రామానికి ఇచ్చారు. అప్పటినుంచి శివారెడ్డికి తోడుగా వృద్ధ తల్లి గంగమ్మ మాత్రమే ఇంట్లో ఉన్నారు. గంగమ్మకు నడవలేని స్థితి ఉండటంతో ఆమె సర్వదాయ బాధ్యత శివారెడ్డికే ఉంది. అంతేకాక, ఇటీవల శివారెడ్డికి గొంతు నొప్పి, వాపు తీవ్రమవడంతో బెంగళూరులోని ఆసుపత్రికి వెళ్లాడు. అక్కడ వైద్యులు శస్త్రచికిత్స అవసరమని తెలిపారు. వయసు, ఒంటరితనం కారణంగా శస్త్రచికిత్స చేయించుకునే ధైర్యం తలెత్తక శివారెడ్డి తీవ్ర నిరాశకు లోనయ్యాడు. ఈ పరిస్థితుల్లో "ఆపరేషన్ అయ్యాక నన్ను చూసుకునే వాళ్లు ఎవరు?" అనే ఆలోచనలతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యాడు. చివరగా ఈ తెల్లవారుజామున తన ఇంట్లో ఉన్న దూలానికి తాడు కట్టి ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. శివారెడ్డిని చూసే కేవలం ఒక తల్లి మాత్రమే ఉండటంతో మృతదేహాన్ని గ్రామస్థులు, బంధువులు చూసి తీవ్ర దుఃఖాన్ని వ్యక్తం చేస్తు న్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## అమరావతి జర్నలిస్ట్ రాష్ట్ర క్రికెట్ టోర్నీ విజేత కడప



**పులివెందుల, జూన్ 5 (జనస్వరం) :** గుంటూరు కేంద్రంగా జూన్ 2 వతేది నుంచి 4వ తేది వరకు జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జరిగిన అమరావతి జర్నలిస్ట్ రాష్ట్ర క్రికెట్ టోర్నీ విజేతగా కడప జిల్లా విజయం సాధించింది. లీగ్ మ్యాచ్‌లో నెల్లూరు పైన 29 పరుగుల తేడాతో విజయం సాధించి క్వార్టర్ ఫైనల్‌లో విజయనగరం మీద 118 పరుగులతో, సెమీ ఫైనల్‌లో శ్రీకాకుళంపై 38 పరుగుల తేడాతో గెలుపొంది ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఫైనల్ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కి దిగిన కడప జట్టు నిర్ణీత 16 ఓవర్లలో 169/4 పరుగులు సాధించగా చిత్తూరు జట్టు 16 ఓవర్లు ముగిసే సరికి 135/6 పరుగులు సాధించడంతో కడప జట్టు చిత్తూరు జట్టుపై 34 రెండు తేడాలతో విజయం సాధించి రాష్ట్రస్థాయి టోర్నీని సాధించింది. కడప జట్టు అది నుంచి సమిష్టిగా రాణిస్తూ ప్రత్యర్థి జట్టుపై విజయం సాధిస్తూ అమరావతి జర్నలిస్ట్ కప్‌ను కడప జట్టు కైవసం చేసుకుంది. విజేత కడప జట్టు సభ్యులు బి.రామసుబ్బారెడ్డి కెప్టెన్ (నేటి దినపత్రిక సూర్య బ్యూరో), భాస్కర్ రెడ్డి వైస్ కెప్టెన్ (ప్రజాశక్తి), సురేంద్ర యాదవ్ (10 టివి స్టాఫ్ రిపోర్టర్) జి.వి. రమణారెడ్డి (వార్త), శేషు(పబ్లిక్ టుడే), మధు (నేటి దిన పత్రిక సూర్య), మాధవ్ రెడ్డి(సాక్షి), ఓబులేష్ (ఐ న్యూస్), జయ ప్రసాద్ (సాక్షి), అరుణ్ కుమార్ (మన జన ప్రగతి), షరీఫ్ పటాన్(బి ఆర్ కే న్యూస్), సురేష్(టీవీ 9), శ్రీనాథ్ రెడ్డి(కే టి వి ఎండి). విజేతలు అయిన కడప జట్టుకి రన్నరప్ చిత్తూరు జట్టులకు జేసాప్ రాష్ట్ర కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.

## దెందులూరులో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**





**దెందులూరు, జూన్ 5 (జనస్వరం) :** ప్లాస్టిక్ పెనుభూతాన్ని తరిమేసి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. గురువారం స్థానిక శ్రీ గారపాటి హైమావతి ఉన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ, టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొం దయ్య చౌదరి, టీడీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఇప్పిలి వెంకటేశ్వరరావు, టీడీపీ సీనియర్ నేత సంపంగి వేణుగోపాల తిలక్, మైనార్టీ సెల్ నాయకులు షేక్ జహీర్ అహ్మద్, ఎంపీటీసీ శేషారత్నం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం వడ్లపట్ల విజయ కుమార్‌తో కలిసి హైస్కూల్ ఆవరణలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కంతేటి శ్రీదేవి, అధికారులు ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వ హించారు. ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమానికి విచ్చేసినటువంటి ప్రతి ఒక్కరికి కూడా రకరకాల పండ్ల మొక్కలు చెట్లు, మొక్కలను అందించినట్లు తెలిపారు. ప్రతి గ్రామం నుంచి కూడా వచ్చి గ్రామ సచివాలయంలో మొక్కలు అందుబాటులో ఉన్నా యని, ఎవరికి నచ్చినటువంటి మొక్కలు వారు తీసుకెళ్లి వారి ఇంటి దగ్గర వేసి పర్యావరణాన్ని కాపా డాలని ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. మండలాభివృద్ధి అధికారి కంతేటి శ్రీదేవి మాట్లా డుతూ గ్రామ ఉపాధి శ్రామికులందరూ కూడా ప్రతి ఒక్కరు కూడా ప్రతి ఇంటి దగ్గర కూడా మొక్క వేసి పెంచి వాటిని పరిరక్షించి ఈ కాలుష్యాన్ని నివారించడానికి తోడ్పడాలని కోరారు. గారపాటి నారాయణ మాస్టర్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది గ్రంథ పాలకులు గుల్లపూడి వెంకటే శ్వరరావు, రికార్డు సహాయకులు జీ వెంకటేష్, జూనియర్ అసిస్టెంట్ ప్రభుపాల్, భాస్కర్ ప్రసాద్, సుధీర్, లావణ్య కళ్యాణి, పద్మ, పద్మావతి, ఆశీర్వాదం, విజయానంద్ కుమార్, బాలాజీ, లోవరాజు, ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామస్తులు, నాయకులు, పార్టీ నాయకులు, అధికారులు అందరూ పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చింతపల్లిలో వర్ష బీభత్సం.. ప్రజలు అవస్థలు



**చింతపల్లి, జూన్ 5 (జనస్వరం) :** గురువారం మధ్యాహ్నం మండల కేంద్రాన్ని భారీ వర్షం అతలాకుతలం చేసింది. ఉరుములు, మెరుపులతో కూడిన గాలివాన బీభత్సం సృష్టించడంతో ప్రజల జీవనశైలి స్తంభించింది. మారుమూల గ్రామాల నుంచి అత్యవసర సేవలు, నిత్యావసరాల కోసం వచ్చిన వందలాది మంది ప్రజానీకం తడిసి ముద్దా అయ్యారు. వర్షం తీవ్రతకు ప్రధాన రహదారులు జలమయమైపోయాయి. మోటారు సైకిళ్లు, ఆటో, రిక్షాలు నీట మునిగిపోయాయి. ట్రాఫిక్ కదలిక నిలిచిపోయింది. తుంపర్లపై నీరు నిలిచిపోయిన నేపథ్యంలో నడకే కష్టంగా మారింది. విద్యుత్ కొంతసేపటికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విషయాన్ని తెలుసుకున్న స్థానిక అధికారులు పరిస్థితిని సమీక్షిస్తున్నప్పటికీ, వర్ష ప్రభావాన్ని తగ్గించే చర్యలు అవసరమని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. చిన్నారులతో వచ్చిన కుటుంబాలు తల దాచుకునే స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నాయి. చింతపల్లి అంతటా ప్రజల్లో ఆందోళన వ్యాప్తి చెందింది.

## శ్రీశైలం దేవస్థానంలో భారీ స్థాయిలో అంతర్గత బదిలీలు

**95 మంది ఉద్యోగులను అంతర్గత బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ..**

**శ్రీశైలం జూన్ 5 (జనస్వరం) :** శ్రీశైలం దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని మరోసారి భారీ స్థాయిలో స్థానిక అంతర్గత బదిలీలు జరిగాయి. ఏకంగా 95 మంది ఉద్యోగులను అంతర్గత బదిలీ చేస్తూ ఆలయ ఈఓ శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో శ్రీశైలం దేవస్థానంలో 95 మంది ఉద్యోగులకు స్థానచలనం కలిగినట్టు అయింది. ఏఈఓ స్థాయి నుంచి ఒప్పంద కార్మికుల వరకు మొత్తంగా 95 మంది ఉద్యోగులను స్థానికంగా అంతర్గత బదిలీలు చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భారీ స్థాయిలో బదిలీలు జరగడం ఇది రెండోసారి అయితే, శ్రీశైలం దేవస్థానంలో భక్తుల సౌలభ్యం కోసమే ఉద్యోగులను అంతర్గత బదిలీలు జరిగాయని, అలాగే బదిలీలలో డిప్యూటీ ఈఓకు దేవస్థానంలో 8 విభాగాలకు సంబంధించి విధులు కేటాయించారు. అసిస్టెంట్ కమిషనర్, ఏఈఓ చంద్రశేఖర్ రెడ్డికు దేవస్థానంలో 4 విభాగాలకు సంబంధించిన విధులు కేటాయించినట్టు ఆలయ ఈఓ శ్రీనివాసరావు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జారీ చేసిన బదిలీల ఉత్తర్వుల ప్రకారం సంబంధిత ఉద్యోగులు ఇప్పటి వరకు నిర్వహించిన విధుల నుంచి నూతనంగా కేటాయించిన విధులకు హాజరుకావాలని ఆలయ ఈఓ శ్రీనివాసరావు ఆదేశించారు.

# విజయవాడ రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.850 కోట్లు.. నీతి ఆయోగ్ ఆమోదం

- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- 4వ డివిజన్‌లో రూ.70 లక్షల వ్యయంతో పలు రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన
- శంకుస్థాపన చేసిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్
- త్వరలో ఆటోనగర్‌కు నీళ్ళు అందిస్తామన్న ఎమ్మెల్యే గద్దె



**విజయవాడ, జూన్ 5 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** విజయవాడ రైల్వే స్టేషన్‌ను పీపీపీ విధానంలో అభివృద్ధి చేసేందుకు రూ.850 కోట్లను మంజూరు చేయడానికి నీతిఆయోగ్ ఆమోదం తెలిపింది. మూడు సంవత్సరాల్లో రైల్వేస్టేషన్‌ను పూర్తి స్థాయిలో ఆధునీకరణ పద్ధతిలో అభివృద్ధి చేస్తామని, వచ్చే నెలలోనే రైల్వే స్టేషన్ అభివృద్ధికి టెండర్లు పిలుస్తారని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 4వ డివిజన్ సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలోని సుమారు రూ.70 లక్షల అంచానా వ్యయంతో చేపట్టిన వివిధ రోడ్ల నిర్మాణ పనులను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో తూర్పు నియోజకవర్గ పరిధిలోని కాలనీలను అభివృద్ధి చేయడం చాలా ఆనందంగా వుందన్నారు.అలాగే విజయవాడ రైల్వే స్టేషన్‌లో జరగబోయే ఆధునీకరణ పనులు గురించి వివరించారు. నీతిఆయోగ్ నుంచి నిధులు రాబట్టేందుకు విశేష కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి, సహకరించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. అలాగే సీఎం చంద్రబాబు అడుగుజాడల్లో నడుస్తూ ప్రతినిత్యం ప్రజల చెంతనే వుంటూ వారి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రజాసేవ చేయటంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌ను తాను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళుతున్నానని ఎంపీ కేశినేని శివనాథ్ చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మట్లాడుతూ విజయవాడ అంటే రాష్ట్ర రాజధాని నగరమన్నారు. రైల్వే స్టేషన్ నిర్మాణానికి రూ.850 కోట్లు మంజూరు చేయించడం అంటే ఎంపీ కేశినేని శివనాథ్‌ను అభినందించాల్సిన విషయమన్నారు. ఆటోనగర్‌కు నీళ్ళు ఇచ్చేందుకు కూడా ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేకంగా దృష్టి పెట్టారని, త్వరలోనే ఆటోనగర్ వాసులు శుభవార్తను వింటారని చెప్పారు. మంచినీటి ధార మాదిరిగా విజయవాడ అభివృద్ధికి సీఎం చంద్రబాబు నిధులను విడుదల చేస్తున్నారని చెప్పారు. విజయవాడ నగర అభివృద్ధికి డీపీఆర్ రూపొందించి ఇస్తే ఎన్ని వేల కోట్ల రూపాయలు అయినా మంజూరు చేయడానికి సీఎం చంద్రబాబు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు హాయంలో నగరంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడానికి తమకు సమయం లేనంత సంఖ్యలో కూటమి ప్రభుత్వ హాయంలో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హాయంలో నగర అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని చెప్పారు. నగర అభివృద్ధికి రూ.150 కోట్లు మంజూరు చేస్తున్నానని అసెంబ్లీలో జగన్ మోహన్‌రెడ్డి ప్రకటన చేశారే కాని ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదన్నారు. నగరాన్ని అభివృద్ధి చేయడానికి సీఎం చంద్రబాబు ఇప్పటికే అధిక సంఖ్యలో నిధులు మంజూరు చేశారని, మరిన్ని నిధులను మంజూరు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నారన్నారు. విజయవాడ నగరంలో అన్ని సమస్యలను పరిష్కరించి, ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించి నగరం రుణాన్ని తాము తీర్చుకుంటామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ జాస్తి సాంబశివరావు, కార్పొరేటర్ మమ్మనేని ప్రసాద్, 4వ డివిజన్ ప్రెసిడెంట్ గొల్లపూడి నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు యేర్నేని వేదవ్యాస్, కోడూరు ఆంజనేయ వాసు, చినుముల సురేష్, వెంకటేశ్వరరావు, బొప్పన రామమోహన్‌రావు, సజ్జ బాబూరావు, మండవ వెంకటేశ్వరరావు, అనంత పద్మనాభ మూర్తి, కార్పోరేషన్ ఈఈ సామ్రాజ్యం, ఏఈ దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం

- ఇళ్ల స్థలాలు లేని వారు ఎవరు ఉండకూడదు
- ఎంపీ వేమిరెడ్డి సహకారంతో 76 లక్షలతో పాటూరులో చేనేత క్లస్టర్
- సోలార్ విద్యుత్‌పై అవగాహన కల్పించండి
- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**కోవూరు, జూన్ 5 (జనస్వరం) :** కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు, సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. గురువారం కోవూరు మండలంలోని గుమ్మళ్ళ దిబ్బ గ్రామంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక పాఠశాలలో ఆమె మొక్కలు నాటారు. పేదల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఆమె చెప్పారు. ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి వారికి అవసరమైన పనులు చేయించుకోవాలన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో 76 లక్షల వ్యయంతో పాటూరు చేనేత క్లస్టర్ వచ్చిందని వివరించారు. రాబోయే రోజులలో ఎస్టీ ప్రజలకు మరింత మేలు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. గ్రామంలో ఎస్టీ ప్రజలు ఎవరైనా ఉండి వారికి పక్కా ఇల్లు లేకపోయినా, స్థలాలు లేనివారికి తప్పకుండా ఇంటి సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. అలాగే అవినీతికి తావులేని అభివృద్దే తమ నినాదమని, ప్రజలకు సేవ చేసే భాగ్యం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. గుమ్మళ్ళ దిబ్బ గ్రామంలో ప్రధానంగా ఇళ్ల స్థలాలు,పెన్షన్లు, డ్రైనేజీలు, సీసీ రోడ్ల సమస్యలు ఉన్నట్లు తన దృష్టికి వచ్చాయని, సమస్యలను వీలైనంత త్వరగా దశల వారీగా పరిష్కరించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, కోవూరు టిడిపి మండల అధ్యక్షులు, కొల్ల సుధాకర్ రెడ్డి, కోవూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి చప్పిడి శ్రీనివాసులు రెడ్డి, జనసేన కోవూరు మండల అధ్యక్షులు ఎస్కే అల్తాఫ్, కోవూరు మండల కూటమి నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణే మనుగడకు పునాది

**అటవీశాఖ చింతపల్లి డివిజన్ అధికారి నర్సింగరావు**



**చింతపల్లి, జూన్ 5 (జనస్వరం) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల-1 ఆవరణలో అటవీశాఖ ఆధ్వర్యంలో బుధవారం విశిష్టంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అటవీశాఖ చింతపల్లి డివిజన్ అధికారి వై.వి. నర్సింగరావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ లేకుండా మనుగడ సాధ్యం కాదు. ప్రకృతి మనకు ఇచ్చిన వనరులు పరిమితమైనవే. వాటిని జాగ్రత్తగా వాడుకొని, భవిష్యత్ తరాలకు ఒక ఆరోగ్యకరమైన జీవవాతావరణాన్ని అందించడమే మన బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఇన్చార్జి తహశీల్దార్ టి.రామకృష్ణ, ఎస్ఐ ఎం.వెంకటరమణలు మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణపై సందేశాత్మకంగా ప్రసంగించారు. పచ్చదనాన్ని విస్తరించేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక్కొక్క మొక్క నాటాలని, అలాగే వాటి సంరక్షణ పట్ల శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. అటవీశాఖ సిద్ధం చేసిన పలు రకాల మొక్కలను ఉపాధ్యాయులు, అధికారులు, అటవీ సిబ్బంది కలిసి నాటారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములుగా మారాలన్న సంకల్పంతో కార్యకర్తలు ముందుకు వచ్చారు. మొక్కలు నాటడం ద్వారా భూమికి కొత్త జీవం పోయగలమనే ఆత్మవిశ్వాసం ప్రతి ఒక్కరిలో మేల్కొనాలని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, అటవీ శాఖ చింతపల్లి రేంజ్ అధికారి అప్పారావు, డిప్యూటీ రేంజ్ అధికారి దేవరాజు వెంకటరాజు, మండల విద్యాశాఖ అధికారులు పనసల వీర వెంకట వరప్రసాద్, గెమ్మెలి బోడం నాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాగిన రామరాజు పడాల్, డిప్యూటీ తహశీల్దార్ గిడ్డి రాజ్ కుమార్, బీట్ ఆఫీసర్లు మండి భూషణం, పుష్ప, బేస్ క్యాంపు సిబ్బంది, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పెంటకోటలో కోస్టల్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**పాయకరావుపేట, జూన్ 5 (జనస్వరం) :** మండలంలోని జలదాటి గ్రామమైన పెంటకోటలో కోస్టల్ సెక్యూరిటీ పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. కోస్టల్ సెక్యూరిటీ డీఐజీ గోపినాథ్ జెట్టి, విశాఖపట్నం కోస్టల్ సెక్యూరిటీ అడిషనల్ ఎస్పీ జీబీఆర్.మధుసూదన్ రావు ఆదేశాల మేరకు ఈ శిబిరం నిర్వహించారు. పెంటకోట కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ సీఐ వై. మురళి రావు, ఎస్ఐ రత్నశేఖర్, ఏఎస్ఐ కృష్ణ, స్టేషన్ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించారు. మంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన వైద్యులు డాక్టర్ ఎన్.సంకీర్తి, డాక్టర్ జి.స్వరాజ్యం, ఎంపీహెచ్ఇఓ పి.రాముడు, సూపర్వైజర్లు కె.శ్రీనివాసరావు, డి.హేమంత్, ఎంఎల్‌హెచ్‌పీ నాయుడు ఇతర వైద్య సిబ్బందితో కలిసి వైద్య సేవలు అందించారు. ఈ శిబిరానికి పెంటకోట గ్రామం మాత్రమే కాకుండా పరిసర గ్రామాల ప్రజలు కూడా అధిక సంఖ్యలో హాజరయ్యారు. వారికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడమే కాక, అవసరమైన మందులు కూడా పంపిణీ చేశారు. గ్రామస్థులు ఈ సేవలను అభినందించారు.

# రహదారి కొలతల కొలుపులో అన్ని తప్పులే...?

- డబ్బున్న వాడికి ఒక న్యాయం...డబ్బు లేని వాడికి ఒక న్యాయమా...?
- చింతపల్లి జడ్పిటీసీ సభ్యుడు బాలయ్య ఆగ్రహం



**చింతపల్లి, జూన్ 5 (జనస్వరం) :** మండల కేంద్రంలోని ప్రధాన రహదారికి ఇరువైపుల ప్రభుత్వ భూముల కొలతల విధానంపై జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రెవెన్యూ శాఖ అధికారులు కొలతల పేరుతో పలు దుకాణాలపై అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి హనుమాన్ జంక్షన్ కూడలి వరకు, అలాగే హనుమాన్ జంక్షన్ నుండి పాత బస్టాండ్ వరకు భూముల కొలతల ప్రక్రియలో విభిన్న ప్రమాణాలు పాటించడం వల్ల వ్యాపారులు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కొంతమందికి నష్టం కలిగించేలా, మరికొంతమందికి ఉపశమనం కలిగించేలా కొలతలు చేయడం తగదని విమర్శించారు. డబ్బున్నవారికి ఒక న్యాయం, డబ్బులేనివారికి మరొక న్యాయమా...? అంటూ ప్రశ్నించారు. అన్ని ప్రాంతాల్లో ఒకే విధంగా కొలతలు నిర్వహించకపోతే, కొలతల ప్రక్రియను తక్షణమే నిలిపేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా అల్లూరి జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి జరుగుతున్న అవకతవకలను సరిచేయాలని కోరారు. లేకపోతే వ్యాపారులతో కలిసి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సంఘటన స్థలానికి పోలీసులు, రెవెన్యూ అధికారులు, స్థానికులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. పోలీసులు పరిస్థితిని సమీక్షించి ఉద్యమకారులను సమన్వయపరిచి, శాంతియుతంగా పంపించి గందరగోళాన్ని నివారించారు. ఈ ఘటనలో నష్టపోయిన పలువురు దుకాణదారులు, బాధితులు పాల్గొన్నారు.

# యోగ మన నిత్య జీవితంలో భాగం కావాలి

**ఎన్సీసీ కల్నల్ కమాండెంట్**




**నంద్యాల, జూన్ 5 (జనస్వరం) :** యోగ మన నిత్య జీవితంలో భాగం కావాలని తొమ్మిదవ బెటాలియన్ గర్ల్స్ ఎన్సీసీ విభాగం కాల్నల్ జోబి ఫిలిప్ పేర్కొన్నారు. శ్రీ రామకృష్ణ అటానమస్ డిగ్రీ, పీజీ కళాశాలలో ఎన్సీసీ కంబైన్డ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంపులో భాగంగా గురువారం యోగ విద్యార్థులతో శిక్షణ కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ డాక్టర్ జి.రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలో ఉన్న ప్రసిద్ధ శైవ క్షేత్రం ప్రథమనంది పుణ్యక్షేత్రంలో చారిత్రక ప్రదేశంలో యోగాను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా జోబి ఫిలిప్ మాట్లాడుతూ ప్రతిరోజు తమ విద్యార్థులు యోగ సాధనాలు చేస్తున్నారని యోగ వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. రోజు ఒక గంట యోగ ప్రాక్టీస్ చేయడం వలన మానసిక శారీరక దృఢత్వం ఏర్పడుతుందని కేంద్ర ఆయుష్ శాఖ విభాగం వారి సూచనల మేరకు యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కళాశాల చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రథమనంది ఆలయ ఈఓ అనుమతి తీసుకుని ఎన్సీసీ విభాగం వారు ప్రసిద్ధ ఈ పుణ్యక్షేత్రంలో యోగాను నిర్వహిస్తూ ఉన్నారని, యోగా అంటే వ్యాయామం సాధనాల సమాహారం, ఆధ్యాత్మిక రూపం, విద్యార్థులకు ఎన్సీసీ క్యాడెట్స్‌కు యోగ ప్రాక్టీసు చేయించడం వలన జ్ఞాపకశక్తి మెదడు చురుకుగా పనిచేస్తుందని, రక్తప్రసరణ పెరుగుతుందని శరీరంలోని వ్యర్థ మలినాలు బయటకు పోతాయన్నారు. యోగ భారతదేశంలో అతి ప్రాచీనమైన ఆధ్యాత్మిక, శారీరక అభ్యసనం. ప్రతిరోజు యోగా చేయటం వలన మనసు శరీరం ఆత్మ ఒకటవుతుందని దీనివలన ఏకాగ్రత పెరుగుతుందని, మన వ్యక్తిత్వం మన నియంత్రణలో ఉంటుందన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ఈ నెల రోజులు యోగ సాధనం చేయడం వలన ప్రజలలో విద్యార్థులలో సమాజంలో అవగాహన పెరిగి అందరూ మంచి ఆరోగ్యం దిశగా ప్రయత్నం చేస్తారని, ఆ ప్రయత్నం సఫలీకృతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. యోగా శిక్షకురాలిగా కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ లలితా సరస్వతి వ్యవహరించారు. యోగ ప్రాక్టీస్‌లో క్యాంపు కమాండెంట్ కాల్నేల్ జోబి ఫిలిప్, డిప్యూటీ క్యాంపు కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ శ్రీ ప్రియ మేడం యోగ సాధనాలు చేస్తూ పాల్గొన్నారు. ఎన్సీసీ కేర్ టేకర్ ఆఫీసర్స్ యామిని, సుష్మ, లక్ష్మి దుర్గ, ఎన్సీసీ సిబ్బంది సీనియర్ జేసీఓ భాషా, దీప్తి సింగ్, ధర్మేంద్ర సింగ్, భువనచంద్ర, భూపాల్ సింగ్, మునీందర్, షేరీఫ్, నజీర్ అహ్మద్, విజయేందర్ ఎన్సీసీ క్యాడేట్స్ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# వరద నీరు ఐసీడీఎస్ కార్యాలయంలోకి ప్రవేశం


**జాతీయ రహదారి అధికారుల నిర్లక్ష్యంపై ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఆగ్రహం**




**చింతపల్లి, జూన్ 5 (జనస్వరం) :** మండల కేంద్రంలోని శిశు సంక్షేమ శాఖ (ఐసీడీఎస్) కార్యాలయం భారీ వర్షానికి నీటమునిగి, కార్యాలయంలో ఉన్న అంగన్‌వాడీ సరుకులు తడిసి ముద్దయ్యాయి. ఈ నేపథ్యంలో జాతీయ రహదారి అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి జి. వెంకటరమణి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మధ్యాహ్నం కురిసిన మోస్తరు నుంచి భారీ వర్షానికి ఎత్తైన ప్రాంతాల నుండి వరద నీరు ఉధృతంగా జాతీయ రహదారి పైకి చేరి, అక్కడి నుంచి ఐసిడిఎస్ కార్యాలయంలోకి ప్రవేశించినట్టు తెలిపారు. దీంతో అక్కడ నిల్వ ఉన్న శిశు పోషకాహార ప్యాకెట్లు, విద్యా సామగ్రి తదితర అవసరమైన సామగ్రి తడికి పనికిరాని స్థితికి చేరాయని ఆమె విచారం వ్యక్తం చేశారు. ఘటనాస్థలిని సందర్శించిన ఐసీడీఎస్ అదనపు ప్రాజెక్ట్ అధికారిణి ఎం.రామలక్ష్మి, తడిసిన సరుకులను పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారిణులు మాట్లాడుతూ కార్యాలయం చుట్టూ రక్షణ గోడ సమయానికి నిర్మించి ఉంటే ఈ దుస్థితి ఎదురుకావాల్సి వచ్చేది కాదని చెప్పారు. వచ్చే రోజుల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాతీయ రహదారి అధికారులు తక్షణమే స్పందించి, ఐసీడీఎస్ కార్యాలయానికి నాణ్యమైన రక్షణ గోడ నిర్మించాలని వారు డిమాండ్ చేశారు.

# మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..

**పోతునూరు హై స్కూల్, ప్రభుత్వ ఆసుపత్రిలో మొక్కలు నాటిన టీడీపీ నాయకులు**





**దెందులూరు, జూన్ 5 (జనస్వరం) :** పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రకృతి మనకు ఇచ్చిన వనరులు పరిమితమైనవే, వాటిని జాగ్రత్తగా వాడుకుని భవిష్యత్ తరాలకు ఒక ఆరోగ్య కరమైన జీవ వాతావరణ అందించడమే మన బాధ్యతని టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ బొడ్డేటి మోహన్ బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు నున్న లక్ష్మణ్, గ్రామ పార్టీ కార్యదర్శి తోట సురేష్, టీడీపీ యూనిట్ ఇంచార్జ్ బాయి రాంప్రసాద్ అన్నారు. గురువారం పోతునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఆసుపత్రిలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవం వన మహోత్సవం కార్య క్రమంలో భాగంగా మండల టీడీపీ ఉపాధ్యక్షులు తలారి ధన్య కుమార్, టీడీపీ నాయకులు డొక్కు వెంకటేశ్వరరావు, గండి రాజా, లంక అప్పారావు, జక్కుల జాన్ బాబు, సున్నా రాంబాబు, బాలు, బిల్లా వీర్రాజు, బుద్దా సాంబశివరావు, ఆగుళ్ల నాగేశ్వరరావు, ఎన్నింటి పండు, చలసాని రాంబాబు, కొత్త సాంబశివరావు పార్టీ నాయకులు, కార్యకర్తలు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ పట్ల తమ నిబద్ధతను చాటారు.

# ఐఆర్‌ఏ కార్యాలయ ప్రారంభానికి జర్నలిస్టులందరూ ఆహ్వానితులే

**ప్రారంభించనున్న మైనార్టీ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్**



**నంద్యాల, జూన్ 5 (జనస్వరం) :** ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ నిత్యం సమాజ శ్రేయస్సు కోసం పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల రక్షణ కోసం ఐఆర్‌ఏ పని చేస్తుందని ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సమాచారం అందించడంలో నిత్యం పరితపిస్తూ సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. ప్రభుత్వాలు మారినా జర్నలిస్టుల బతుకులు మారలేదన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు చొరవ చూపాలని కోరారు. ఐఆర్‌ఏ జాతీయ కార్యదర్శి యలనాటి జాషువా మాట్లాడుతూ రానున్న కాలంలో జర్నలిస్టులకు ప్రభుత్వం అందించాల్సిన అన్ని రాయితీలు, పథకాలు అందించేందుకు ఐఆర్‌ఏ కృషి చేస్తుందన్నారు. ప్రతి పాత్రికేయునికి అండగా ఐఆర్‌ఏ నిలుస్తుందన్నారు. జర్నలిస్టుల కుటుంబాల భవిష్యత్తు అండగా నిలుస్తుందన్నారు. అనంతరం ఐఆర్‌ఏ గౌరవ సలహాదారు బ్యూరో సంటిగారి జయప్రకాష్ మాట్లాడుతూ వృత్తిలో చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా వృత్తి విషయంలో స్వేచ్ఛగా వార్తలు రాసే వాతావరణం ప్రభుత్వాలు కల్పించాలన్నారు. వర్కింగ్ జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు, జీవిత బీమా వంటి ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరారు. అనంతరం నంద్యాల జిల్లా అధ్యక్షులు లెజెండ్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఐఆర్‌ఏతో నంద్యాల జిల్లాలో మార్పు వస్తుందని నాణ్యమైన జర్నలిజానికి ఐఆర్‌ఏ అండగా నిలుస్తుందన్నారు. యూనియన్లకు అతీతంగా ఐఆర్‌ఏ పని చేస్తుందని, సమస్య ఏదైనా సావధానంగా పరిష్కరించేందుకు ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ ముందుంటున్నారు. కార్యక్రమంలో ఐఆర్‌ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ బాబు, ఐఆర్‌ఏ జిల్లా జనరల్ సెక్రటరీ రంగా రావు, జిల్లా కార్యదర్శి చంటి, సీనియర్ పాత్రికేయులు విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# రూథర్ ఫర్డ్ అతిథి గృహానికి మోక్షం ఎప్పట్లో..?

**బ్రిటిష్ కాలపు గుర్తుగా అభివృద్ధి చేయాలంటూ ప్రజలు, విద్యార్థుల ఆకాంక్ష**








**చింతపల్లి, జూన్ 5 (జనస్వరం) :** అల్లూరి సీతారామరాజు పోరాట భూమిగా చరిత్రలో నిలిచిన లంబసింగి ప్రాంతం పర్యాటక హబ్‌గా వేగంగా అభివృద్ధి చెందుతుంది. ఇదే నేపథ్యంలో బ్రిటిష్ పాలనలో నిర్మితమైన రూథర్ ఫర్డ్ అతిథి గృహం పునరుద్ధరణపై ప్రజలు, విద్యార్థుల్లో ఆశలు పెరుగుతున్నాయి. లంబసింగి-కొర్రుబయలు గ్రామాల మధ్య ఉన్న ఈ చారిత్రక భవనం ప్రస్తుతం శిధిలంగా మారిన పరిస్థితి నానాటికీ మరింత దిగజారుతోంది. అయితే, తాజాగా లంబసింగి-తాజంగి మార్గంలో స్వాతంత్ర్య సమరయోధులకు అంకితంగా మ్యూజియం ఏర్పాటవ్వడం, అలాగే చింతపల్లి నుంచి తాజంగి మీదుగా పాడేరు వెళ్లే రహదారి జాతీయ రహదారిగా అభివృద్ధి చెందుతుండటంతో ఈ ప్రాంతానికి ప్రాధాన్యం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో రూథర్ ఫర్డ్ గెస్ట్ హౌస్ పునరుద్ధరించడంతోపాటు, బ్రిటిష్ కాలపు చారిత్రక సంఘటనలను ప్రతిబింబించే శిలా ఫలకాలు, విగ్రహాలు ఏర్పాటు చేసి ప్రత్యేక చారిత్రక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్నది ప్రజల ఆకాంక్ష. విద్యార్థుల శిక్షణకు, చరిత్రపై అవగాహన కల్పించేందుకు ఇది అనువైన వేదికగా మారుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రతి సంవత్సరం స్థానికులు స్వచ్ఛందంగా గెస్ట్ హౌస్ పరిసరాలను శుభ్రం చేస్తుండడం గమనార్హం. అయితే, అధికారాల వైఖరి మాత్రం నిరాశను కలిగిస్తోంది. ఇటీవల గెస్ట్ హౌస్‌కు దారి చూపే పాత బోర్డును గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయగా, అక్కడ కొత్త బోర్డు ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని వారు వేడుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా ఈ చారిత్రక గెస్ట్ హౌస్ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటే, లంబసింగి ప్రాంతానికి అదనపు ఘనత చేకూరుతుందని ప్రజలు నమ్ముతున్నారు. చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించాలంటే, ఇలాంటి స్థలాలను అభివృద్ధి చేయడమే మార్గమని వారు స్పష్టం చేస్తున్నారు.

# అద్భుత పర్యాటక కేంద్రంగా మంగినపూడి బీచ్

- మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్ చేతుల మీదుగా అట్టహాసంగా మసులా బీచ్ ఫెస్టివల్ -2025 ప్రారంభం
- ఫెస్టివల్ ఏర్పాట్లను చేసిన మంత్రి కొల్లు రవీంద్ర, అధికార యంత్రాంగాన్ని ప్రశంసించిన మంత్రి దుర్గేష్
- సమగ్ర బీచ్ ఫెస్టివల్ గా రూపొందించిన తీరును కొనియాడిన మంత్రి కందుల దుర్గేష్
- బీచ్ ఫెస్టివల్ విజయవంతం కావాలని ఆకాంక్షించిన మంత్రి దుర్గేష్



**మచిలీపట్నం, జూన్ 5 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** మసులా బీచ్ ఫెస్టివల్‌తో బందరు కొత్త రూపు సంతరించుకుందని, త్వరలో ఈ ప్రాంతాన్ని అద్భుత పర్యాటక కేంద్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. కృష్ణా జిల్లా మచిలీపట్నం సమీపంలోని మంగినపూడి సముద్రతీరంలో మసులా బీచ్ ఫెస్టివల్ -2025ను ఎక్సైజ్ శాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యులు మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి మంత్రి కందుల దుర్గేష్ అట్టహాసంగా ప్రారంభించారు. మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో పర్యాటక శాఖ, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ, కృష్ణా జిల్లా అధికార యంత్రాంగం సంయుక్తంగా మచిలీపట్నం మంగినపూడి బీచ్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మళ్లీ కళా, సాంస్కృతిక వైభవం వెలుగొందేలా 'మసులా బీచ్ ఫెస్టివల్ - 2025'కు చేసిన ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించారు. అంతేగాక అమరావతి ఐకానిక్ టవర్, అసెంబ్లీ ఆకారంలో తయారు చేసిన ముఖ ద్వారం (గేట్ వే ఆఫ్ అమరావతి) ఆకర్షణీయంగా ఉన్నాయన్నారు. వివిధ సముద్ర జీవుల్ని పోలిన ఆకారాలు, కయాకింగ్, కనోయింగ్ వంటి జలక్రీడలు, పారా గ్లైడింగ్ తదితర గేమ్స్ ఆకట్టుకునే రీతిలో సందర్శకులను ఆకర్షించేలా ఏర్పాటు చేయించిన మంత్రి కొల్లు రవీంద్రను ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ మసులా బీచ్ ఫెస్టివల్ మనసు దోచేలా ఉందన్నారు. రాష్ట్రంలో అన్ని బీచ్‌ల గురించి మాట్లాడుతున్నారు అదే సందర్భంలో మంగినపూడి బీచ్ అభివృద్ధి గురించి మాట్లాడమని మంత్రి కొల్లు రవీంద్ర పలు సందర్భాల్లో తనను నిలదీశారని పేర్కొన్నారు. మసులా బీచ్ ఫెస్టివల్‌కు ఇచ్చిన మాట ప్రకారం మంత్రి కొల్లు రవీంద్ర అద్భుత ఏర్పాట్లు చేయడం ఆనందాన్నిచ్చిందన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం, పీఎంల సహకారంతో మచిలీపట్నం బీచ్‌ను అద్భుత పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రపంచ పర్యాటకులను ఆకట్టుకునేలా కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో అఖండ గోదావరి, గండికోటల పర్యాటక ప్రాజెక్టులను చేపట్టామని మంత్రి దుర్గేష్ అన్నారు. రాజమహేంద్రవరంలోని చారిత్రాత్మక హేవలాక్ వంతెనను ఆధునికీకరించి అద్భుతంగా తీర్చిదిద్దనున్నామన్నారు. సూర్యలంక బీచ్‌ను రూ.97 కోట్లతో అభివృద్ధి చేయనున్నామన్నారు. ఇటీవల న్యూఢిల్లీలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర షింగ్ షెకావత్‌ను కలిసిన సందర్భంలో రాష్ట్రానికి మరిన్ని పర్యాటక ప్రాజెక్టులను కేటాయించేందుకు సుముఖంగా ఉన్నారన్నారు. దీనికి సంబంధించిన డీపీఆర్ లు సిద్ధం చేయమన్నారని తెలిపారు. అందులో ఒకటి మంగినపూడి ప్రాజెక్టు అని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ అంశంలో పర్యాటక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్, ఎండీ సహకారం అందిస్తున్నారన్నారు. పర్యాటక రంగానికి సీఎం చంద్రబాబునాయుడు పారిశ్రామిక హోదా కల్పించడంతో కూటమి ప్రభుత్వ ఏడాది కాలంలో ప్రఖ్యాత హోటల్స్, రిసార్ట్స్ రాష్ట్రానికి వచ్చాయని మంత్రి దుర్గేష్ వివరించారు. పారిశ్రామిక రంగానికి ఇచ్చే ప్రోత్సాహకాలు, రాయితీలన్నీ పర్యాటక రంగానికి ఇస్తామని చెప్పడంతో పెట్టుబడులకు పలువురు ఇన్వెస్టర్లు ఆసక్తి చూపిస్తున్నారన్నారు. ఇప్పటికే విశాఖ పట్నం, విజయవాడ, ఢిల్లీలో ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లు నిర్వహించామన్నారు. రాష్ట్రానికి విశాల సముద్రతీరం, ప్రకృతి సౌందర్య ప్రాంతాలు, చారిత్రాత్మక ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు ఉన్నాయని ఇన్వెస్టర్లకు వివరించామన్నారు. తద్వారా 15కు పైగా ప్రసిద్ధ హోటల్స్‌తో అతిథ్య రంగంలో పెట్టుబడులకు ఎంవోయూలు చేసుకున్నామన్నారు. రాబోయే రోజుల్లో పీపీపీ విధానంలో అన్ని పర్యాటక ప్రాంతాల్లో అందమైన హోటల్స్, రిసార్ట్స్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాల క్రీడాకారులను ఇక్కడికి రప్పించిన ఘనత మంత్రి కొల్లు రవీంద్రకే దక్కుతుందన్నారు. కీ.శే. పింగళి వెంకయ్య చేత రూపకల్పన చేయబడిన మువ్వన్నెల జెండాను 100 అడుగుల ఎత్తు ఏర్పాటు చేసిన ఘనత, తద్వారా దేశభక్తిని కల్గించిన ఘనత మంత్రి కొల్లు రవీంద్రదే అన్నారు. ప్రతి ఒక్కరిలో జాతీయత భావం పెంపొందేలా ఆపరేషన్ సింధూర్‌లో వినియోగించిన డ్రోన్ల మిషనరీ మోడల్ ప్రదర్శన ఏర్పాటు అద్భుతం అన్నారు. ఈ సందర్భంగా ఇంత మంచి కార్యక్రమంలో పాలు పంచుకునే అవకాశం కల్పించినందుకు గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, డీసీసీబీ ఛైర్మన్ రామకృష్ణ, స్థానిక ప్రజా ప్రతినిధులు, పర్యాటక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్, కలెక్టర్ బాలాజీ, ఎస్పీ, అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్ల అభివృద్ధికి కృషి చేస్తాను

- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- అంగన్వాడీల పునరుత్థానానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



**విజయవాడ, జూన్ 5 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** అంగన్వాడీ కేంద్రాలకు పూర్వ వైభవాన్ని తీసుకురావడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పష్టం చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఇండక్షన్ స్టవ్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని మొత్తం 55,607 అంగన్వాడీ కేంద్రాల్లో మొదటి దశగా 11,400 కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లను పంపిణీ చేయగా, ఈ కార్యక్రమాన్ని మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ ఈఈఎస్ఎల్ (ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్) సహకారంతో నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఈఈఎస్ఎల్ సీఈవో విశాల్ కపూర్ పాల్గొన్నారు. ఫన్ టైం క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మొదట మొక్కలు నాటి నీళ్లు పోసి, అనంతరం అంగన్వాడీ టీచర్లకు స్టవ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివ నాథ్ (చిన్ని) మాట్లాడుతూ, "విజయవాడ ఎంపీగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఎన్టీఆర్ జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాను. కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణ దేవిని కలిసి లేఖ అందించాను. అంగన్వాడీ కేంద్రాలకు మరింత మద్దతు వచ్చేలా చర్యలు చేపడతా," అని తెలిపారు. అలాగే, పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం గర్వకారణమని పేర్కొంటూ, "సీఎం చంద్రబాబు కోటి మొక్కలు నాటే సంకల్పంతో పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారు. ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే ఆయన లక్ష్యం," అని ఎంపీ తెలిపారు. మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ, "అంగన్వాడీ టీచర్లకు పని ఒత్తిడి తగ్గించడమే లక్ష్యంగా ఆధునిక వంటచెర్లుగా ఇండక్షన్ స్టవ్‌లను అందిస్తున్నాం. చిన్నారుల పోషకాహారాన్ని సమర్థంగా అందించడంలో ఇవి ఎంతో ఉపయోగపడతాయి," అని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులతో పాటు మహిళా సంఘాల ప్రతినిధులు, అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్కేటింగ్‌లో ఐదు పతకాలు సాధించిన కైవల్య

**అభినందించిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**



**విజయవాడ, జూన్ 5 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** తైవాన్‌లో ఇటీవల మార్చి నెలలో 25వ తేదీ నుంచి 30 వరకు జరిగిన అంతర్జాతీయ ఆర్టిస్టిక్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్-2025లో నాలుగు బంగారు, ఒక వెండి పతకం సాధించిన కొప్పరపు కైవల్యను ఎంపీ కేశినేని శివనాథ్ అభినందిం చారు. స్థానిక గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో గురువారం ఎంపీ కేశినేని శివనాథ్‌ను కొప్పరపు కైవల్య మర్యాద పూర్వకంగా కలిశారు. యూత్ కేటగిరిలో పోటీపడిన తను ఫ్రీ స్టైల్, ఇన్ లైన్, సోలో డ్యాన్స్, పెయిర్ స్కేటింగ్‌లో బంగారు పతకాలు సాధించగా, కపుల్ డ్యాన్స్‌లో వెండి పతకం సొంతం చేసుకున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్‌కి కైవల్య వివరించారు. తను సాధించిన పతకాలు ఎంపీ కేశినేని శివనాథ్‌కి చూపించారు. ప్రపంచ క్రీడా వేదిక పై సత్తా చాటి రాష్ట్ర ఖ్యాతి ఇనుపడింప చేసిన కైవల్యను ఆదర్శంగా తీసుకుని క్రీడాల్లో రాణించాలని యువతకు ఎంపీ కేశినేని శివనాథ్ సూచించారు. అలాగే జూలై నెలలో సౌత్ కొరియాలో జరగబోయే ఏషియన్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొనబోతున్న కైవల్య తన మెరుగైన ప్రతిభతో సత్తా చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో కైవల్య తండ్రి శశికుమార్ పాల్గొన్నారు. తనని అభినందించిన ఎంపీ కేశినేని శివనాథ్‌కి కైవల్య కృతజ్ఞతలు తెలిపారు.

## జర్నలిజంలో నైతిక విలువలు పాటించే పాత్రికేయుల్లో సురేష్ ఒకరు

- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- అమరావతి రైతుల ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబుకి కృతజ్ఞత సభ
- ముఖ్యఅతిథులుగా పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు, ఎంపీ కేశినేని శివనాథ్



**విజయవాడ, జూన్ 5 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** జర్నలిజంలో నైతిక విలువలు పాటిస్తూ.. వాటిని కాపాడేందుకు పోరాటం చేసే అతికొద్ది మంది పాత్రికేయుల్లో ఆలపాటి సురేష్ ఒకరు. విధ్వంసం పుస్తకం ప్రచురించక ముందు నుంచే సురేష్ అమరావతి రాజధాని కోసం పోరాటం చేశారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కొనియాడారు. ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా ఆలపాటి సురేష్, ప్రభుత్వ సలహాదారుడిగా అహ్మద్ షరీఫ్, ఏపీ మహిళ కమిషనర్ రాయపాటి శైలజను నియమించినందుకు సీఎం చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలుపుతూ అభినందన సభ కార్యక్రమం అమరావతి రైతుల ఆధ్వర్యంలో గురువారం ఎ ప్లస్ కన్వేషన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు, ఎంపీ కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఆలపాటి సురేష్‌కి ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రెస్ అకాడమీ విలువలు కాపాడే సమర్థత, సామర్థ్యం వున్న సురేష్‌కి ఈ పదవీ కేటాయించినందుకు సీఎం చంద్రబాబుకి ధన్యవాదాలు తెలిపారు. పాత్రికేయ రంగంలో ఎంతో అనుభవం వున్న సురేష్ ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించటంతోపాటు వారి అభ్యున్నతి కోసం తప్పక కృషి చేస్తారన్నారు. అలాగే తాము పదవుల్లో ఉండటానికి కారణం అమరావతి రైతులు పోరాటమే కారణమన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయింది. అమరావతి రైతుల కృషి వల్లే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిందన్నారు. సీఎంగా చంద్రబాబును అధికారంలోకి తీసుకువచ్చి, ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతిని సజీవంగా నిలబట్టేందుకు పోరాడిన అమరాతి రైతులకు రాష్ట్ర ప్రజలందరూ మీకు రుణపడి ఉంటారన్నారు. రాబోయే మూడేళ్లలో అమరావతి రాజధాని ఫలాలు ప్రజలందరికీ అందబోతున్నాయని తెలిపారు. అమరావతి రాజధాని కోసం మహిళలు చేసిన పోరాటం చరిత్ర కూడా మర్చిపోలేదన్నారు. ఈ కార్యక్రమంలో అమరావతి రైతులతో పాటు ఎనిఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధే లక్ష్యంగా పనిచేయటం నెట్టెం రఘురామ్ అలవాటు

**కేడీసీసీబీ కార్యాలయంలో నెట్టెంకు శుభాకంక్షలు తెలిపిన ఎంపీ కేశినేని శివనాథ్**



**విజయవాడ, జూన్ 5 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** ఏ పదవి చేపట్టినా ఆ పదవికే వన్నె తెచ్చే నాయకుడు, ఏ పనిలోనైనా అభివృద్ధి సాధించటమే లక్ష్యంగా పనిచేసే బహుముఖ ప్రజ్ఞాశాలి మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ అంటూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కొనియాడారు. బందరు రోడ్డులోని కేడీసీసీబీ కార్యాలయంలో గురువారం కృష్ణ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్‌గా నెట్టెం రఘురామ్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ కేడీసీసీబీ కార్యాలయంలో నెట్టెం రఘురామ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఛైర్మన్‌గా నెట్టెం నాయకత్వంలో కేడీసీసీబీ మరింత వృద్ధిలోకి రావాలని ఎంపీ కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు. నెట్టెంకు స్వఛ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ కూడా శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు బొమ్మసాని సుబ్బారావు, జంపాల సీతారామయ్యలతో పాటు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కృష్ణాజిల్లాలకు నెట్టెం రఘురామ్, కొనకళ్ల నారాయణ సూర్యచంద్రులాంటి నాయకులు

- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- తుమ్మలపల్లి కళాక్షేత్రంలో కేడీసీసీబీ ఛైర్మన్ నెట్టెం ప్రమాణ స్వీకార మహోత్సవం
- ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్
- పదవుల కోసం కాకుండా టీడీపీ అభివృద్ధికై కృషి నాయకుడు నెట్టెం
- క్రమశిక్షణ గల నాయకులు నెట్టెం, కొనకళ్ల, నాగుల్ మీరా టీడీపీ శ్రేణులకు ఆదర్శం
- సీఎం చంద్రబాబు మాట జవదాటని నాయకులు నెట్టెం, కొనకళ్ల
- నెట్టెం నాయకత్వంలో కేడీసీసీబీను మరింత వృద్ధిలోకి వస్తుందని ఆకాంక్ష



**విజయవాడ, జూన్ 5 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** ఎన్టీఆర్ జిల్లాలో అత్యంత టీడీపీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్. ఉమ్మడి కృష్ణా జిల్లాలో 16 సీట్లు కైవసం చేసుకుందంటే నెట్టెం, కొనకళ్ల సారథులుగా వుండటం వల్లే సాధ్యప డింది. ఉమ్మడి కృష్ణాజిల్లాలకు నెట్టెం రఘురామ్, కొనకళ్ల నారాయణ సూర్యచంద్రులాంటి నాయకు లని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. కృష్ణాజిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్‌గా మాజీమంత్రి, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం ప్రమాణస్వీకార మహో త్సవ కార్యక్రమం గురువారం తుమ్మలపల్లి కళాక్షేత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, ఎమ్మెల్యేలు శ్రీరాం రాజగో పాల్, కొలికపూడి శ్రీనివాసరావులతో కలిసి పాల్గొన్నారు. ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ సభాధ్య క్షత వహించిన ఈ సభలో ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ నెట్టెం రఘురామ్‌కి కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ పదవి అలంకారం మాత్రమే. ఆయన గతంలోనే ఉన్నత పదవులు అలకరించారు. తన అను భవంతో కేడీసీసీ బ్యాంక్ మరింత వృద్ధిలోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. తన రాజకీయ జీవి తంలో మచ్చ లేని నాయకుడిగా పేరు తెచ్చుకున్న నెట్టెం రఘురామ్ బ్యాంక్ ఛైర్మన్‌గా ప్రజలందరికీ జీవనోపాధి కల్పించే విధంగా కృషి చేస్తారని తెలిపారు. పార్టీలో కానీ, నాయకుల మధ్య ఏ సమస్య వచ్చినా నవ్వుతు వాటిని షరిష్కరించగల సామర్థ్యం వున్న నాయకుడు నెట్టెం అంటూ కొనియాడారు. సీఎం చంద్రబాబు ఎన్నికల ముందు తనకి నెట్టెం రఘురామ్ బాటలో నడవాలని సూచించారు. ఆనాటి నుంచి నేటి వరకు నెట్టెం బాటలో నడుస్తున్నాని, ఏ విషయమైన నెట్టెంతో చెప్పే చేస్తానన్నా రు. పదువుల కోసం కాకుండా టీడీపీ అభివృద్ధి కోసం కష్టపడి విజయం అందించిన నాయకుల్లో నెట్టెం రఘురామ్, కొనకళ్ల నారాయణ, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా ముందు వరుసలో ఉంటారని.. వీరిని టీడీపీ శ్రేణులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలకు సీఎం చంద్రబాబు నాయకత్వంలో, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో పదవులు లభిస్తాయన్నారు. పదవులు రాలేదని నిరాశ పడొద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా నుంచి నాయకులు, కార్యకర్తలు, టీడీపీ అనుబంధ సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కర్ణాటకలో జనసేన వైభవం విస్తరిస్తోంది

**అఖిల భారత నాయకులతో సమావేశమైన జనసేన కర్ణాటక శ్రేణులు**



**బెంగుళూరు, జూన్ 5 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** స్థానిక మెజిస్టిక్ గాంధీనగర్ సుఖసాగర్‌లో జనసేన పార్టీ కుప్పం నాయకుడు, కర్ణాటక పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం అధ్యక్షుడు బాలాజి నాయుడు ఆధ్వర్యంలో గురువారం కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన కర్ణాటక నాయకులు కాశి విశ్వనాథ్, అనిల్ కుమార్, ఆనంద్, మహేష్, శ్రీరామచక్రవర్తి, ఎలహంక ప్రవీణ్, ప్రకాష్ మగధీర, సుబ్బు తదితరులు పాల్గొన్నారు. వారు అఖిల భారత అల్ ఇండియా ప్రెసిడెంట్ చింతామణి మహేష్‌ని, అఖిల భారత చిరంజీవి యువత కర్ణాటక అధ్యక్షులు బీజీ నాగేంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో జనసేన కార్యకలాపాలు, అభిమానుల భాగస్వామ్యం, భవిష్యత్తు దిశగా పార్టీ వ్యాప్తి ప్రణాళికలపై చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, "కర్ణాటక రాష్ట్రంలో మెగా కుటుంబం, ముఖ్యంగా చిరంజీవి. పవన్ కళ్యాణ్‌లకు భారీ స్థాయిలో అభిమానులు ఉన్నారు. వీరు కేవలం సినీ అభిమానులు మాత్రమే కాకుండా, జనసేన కార్యకర్తలుగా రాజకీయ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు" అని తెలిపారు. భవిష్యత్తులో జనసేన ఒక కేంద్ర స్థాయిలో కీలక రాజకీయ శక్తిగా మారుతుందని, కర్ణాటకలో కూడా పార్టీకి మంచి ఆదరణ ఉందని వారు వెల్లడించారు. అభిమానులు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, సామాజిక చైతన్యం, యువతలో లీడర్‌షిప్ ప్రోత్సాహం వంటి అంశాలపై ఈ సమావేశంలో ప్రాధాన్యతనిచ్చారు. ఈ సమావేశం అనంతరం జనసేన శ్రేణులు కర్ణాటక వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేయడానికి మరింత చురుకైన చర్యలు తీసుకోవాలని సంకల్పించాయి.

## ప్రపంచ మానవాళికి పెనుముప్పుగా మారిన ప్లాస్టిక్

- పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత
- భవిష్యత్ తరాల వారికి ఆరోగ్యకరమైన సమాజాన్ని అందిద్దాం
- ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా చెట్లు నాటిన ద ఎస్సీ రైల్వే డీఎంఎం చంద్రకాంత్ కడక్



**గుంటూరు, జూన్ 5 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** ప్రపంచ మానవాళితో పాటూ జంతు జాతు లకు సైతం ప్లాస్టిక్ పెనుముప్పుగా పరిణమించిందని దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ మెటీరియల్ మేనే జర్ చంద్రకాంత్ గడక్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా గురువారం చాకలి గుంటలో సామాజిక వేత్త మంజునాధ ఆధ్వర్యంలో పెద్దఎత్తున మొక్కలు నాటారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిధిగా విచ్చేసిన చంద్రకాంత్ మాట్లాడుతూ ఒకసారి వినియోగించి పడేసే ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి పెను సవాలుగా మారిందన్నారు. ప్రాణాపాయమైన సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు మనిషి శరీరాన్ని క్యాన్సర్ రూపంలో చిదిమేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో బాగాస్వామ్యులు కావాలని గడక్ అన్నారు. విశిష్ట అతిధిగా పాల్గొన్న జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో అవసరం లేకున్నా చెట్లని నరికేయటంపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటడమే కాకుండా వాటి పరిరక్షణను సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తన వంతుగా వేలాది చెట్లను నాటుతున్న ప్రకృతి ప్రేమికుడు మంజునాధను ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో నరసయ్య, చైతన్య, ఉదయ్, రమేష్, ప్రసాద్ బాబు, చిన్నారావు, అశోక్, మెహబుబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## చిత్రాడలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు




**చిత్రాడ, జూన్ 5 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పిఠాపురం మండలానికి చెందిన చిత్రాడ గ్రామ సచివాలయం వద్ద మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కొత్తలూరు సునీత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్, చిత్రాడ నీటి సంఘ అధ్యక్షుడు బస్వా నాగసత్తులు, విద్యా కమిటీ ఛైర్మన్ దేశిరెడ్డి సతీష్, నంద్యాల జాన్, బావిశెట్టి నంది, కూటమి ప్రభుత్వానికి చెందిన నాయకులు, సచివాలయ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది, శ్రామికులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు నాయకులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరికి బాధ్యతగా భావించాలి. పచ్చదనం మనకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తుందని, చెట్లను నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు. గ్రామస్థుల సఫలమైన సహకారంతో ఈ మొక్కల నాటే కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, భవిష్యత్ తరాలకు హరిత ప్రపంచాన్ని అందించేందుకు ఇదే సరైన సమయం అని వారన్నారు.

# వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్.. ప్రసన్న

- మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి తప్పుడు మాటలపై కోవూరు టీడీపీ నేతలు ధ్వజం
- వేమిరెడ్డి దంపతులను విమర్శించే స్థాయి నీకు లేదు
- గ్రావెల్ మద్యం ఇసుక కుంభకోణాలు చేసిన నువ్వా మాట్లాడేది
- బ్రోకర్లంతా నీ చుట్టూనే ఉన్నారు, మా దగ్గర పని చేసే నాయకులు ఉన్నారు
- వేమిరెడ్డి దంపతుల సమక్షంలో కోవూరు నియోజవర్గం అభివృద్ధి
- ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎంతో మేలు చేసింది
- హామీలు అమలు చేస్తూ ముందుకు సాగుతుంది



**కోవూరు, జూన్ 5 (జనస్వరం) :** మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి తప్పుడు మాటలపై కోవూరు నియోజకవర్గ టిడిపి నేతలు ధ్వజమెత్తారు. వేమిరెడ్డి దంపతులపై తప్పుడు ఆరోపణలు చేసిన ప్రసన్న కుమార్‌పై తమదైన శైలిలో విమర్శలు గుప్పించారు. బ్రోకర్లంతా ఆయన చుట్టూనే ఉన్నారని, పనిచేసే నాయకులు, కార్యకర్తలు వేమిరెడ్డి దంపతులతో నడుస్తున్నారని వివరించారు. గురువారం ఈ మేరకు కోవూరులోని పివిఆర్ కళ్యాణ మండపంలో మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో కోవూరు మండల పార్టీ అధ్యక్షులు కొల్లా సుధాకర్ రెడ్డి, కొడవలూరు మండల పార్టీ అధ్యక్షులు నాప వెంకటేశ్వర్లు నాయుడు, బుచ్చి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెజవాడ జగదీష్, ఎస్సీ సెల్ నాయకులు దారా విజయబాబు, టీడీపీ సీనియర్ నాయకులు పిఎల్ రావు, చెంచు కిషోర్, ఇంతా మల్లారెడ్డి, ఇందుకూరుపేట సీనియర్ నాయకులు వీరేంద్రబాబు వంటి వారు మాట్లాడారు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డికి మతిభ్రమించి మాట్లాడారని విమర్శించారు. 2019 ఎన్నికలు చేయడానికి కూడా డబ్బులు లేక అప్పులు పాలైన నీకు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహాయ సహకారాలు చేసిన విషయాన్ని మర్చిపోవద్దని గుర్తు చేశారు. అలాంటిది వేమిరెడ్డి దంపతులను విమర్శించటం సిగ్గుచేటు అన్నారు. అప్పులు పాలైన ప్రసన్నకుమార్ రెడ్డి ప్రస్తుతం 50 కోట్లతో భవనం నిర్మిస్తున్నాడని, ఎన్ని అక్రమాలు చేస్తే ఎంత భవనం నిర్మిస్తున్నాడో చెప్పాలన్నారు. ప్రసన్న భాష, యాస పద్ధతి మార్చుకోవాలని హిత బోధ చేశారు. ప్రజలకు సేవ చేయడానికి వేమిరెడ్డి దంపతులు రాజకీయాల్లోకి వచ్చారని ప్రజలకు సేవ చేస్తూనే ముందుకు సాగుతున్నారన్నారు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తమకు క్రమశిక్షణ నేర్పారని, అందుకే తాము సైలెంట్‌గా ఉంటున్నామన్నారు ప్రసన్న లాంటి బ్రోకర్ రాజకీయాలు తమకు చేతకావని చెప్పారు. పార్టీ ఇన్చార్జులు గ్రామాల అభివృద్ధి కోసం కష్టపడుతున్న సంగతి గమనించాలని కూటమి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు నచ్చే వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని, నాయకులను కాపాడుకోలేని దుస్థితిలో వైసీపీ ఉందని ఘాటుగా విమర్శించారు. గతంలో చైర్మన్ పదవులు అమ్ముకున్న చరిత్ర ప్రసన్నకుమార్ రెడ్డిది అని ధ్వజమెత్తారు. ఈవీఎంలు ట్యాంపరింగ్ అంటున్న ప్రసన్నకుమార్ 2009, 2012, 2019లో ఎలా గెలిచారు సమాధానం చెప్పాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని చెప్పారు. వేమిరెడ్డి దంపతులను విమర్శిస్తే తాము కూడా సరైన రీతిలో ఎదురు దాడికి దిగుతామన్నారు. 2019లో ఇచ్చిన ఎన్నికల హామీలను ఎగ్గొట్టిన చరిత్ర జగన్మోహన్ రెడ్డికే ఉందన్నారు అందుకే 224లో ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. వెన్నుపోటు పొడిచిన వాళ్లే వెన్నుపోటు దినం నిర్వహించటం హాస్యాస్పదమన్నారు. వేమిరెడ్డి దంపతుల పైన అవాకులు,చవాకులు పేలితే సరైన జవాబు ఇస్తామన్నారు కోవూరులో పాతా, కొత్త నాయకులు కలిసి పనిచేస్తున్నారని వారందరికీ వేమిరెడ్డి దంపతులు అండగా ఉన్నారన్నారు వైసీపీకి ప్రజలు రెడ్ లైట్ వేశారు కాబట్టే ఇంట్లో కూర్చున్నారని ఎద్దేవా చేశారు. నమ్మి ప్రోత్సహించిన చంద్రబాబుకి వెన్నుపోటు పొడిచిన చరిత్ర ప్రసన్న కుమార్ రెడ్డిదేనని గుర్తు చేశారు. వైసీపీ అంటే బందిపోటు పార్టీ అని, గత ఐదేళ్లు బందిపోట్ల పాలన చేసిన పార్టీకి రాష్ట్రంలో ఉండే అర్హత లేదన్నారు. కూటమి ప్రభుత్వం పింఛన్లను రూ.3000 నుంచి రూ.4000 వేలకు, రూ.6000 వేలకు పెంచి అందిస్తుందని చెప్పారు. 2024 ఎన్నికలకు ముందే మూడు ఎమ్మెల్సీ స్థానాలు గెలుచుకున్న సంగతి గుర్తు చేశారు కూటమి పాలల్లో ఒక్క వ్యక్తికి కూడా పింఛన్ తొలగించిన చరిత్ర లేదన్నారు. వేమిరెడ్డి దంపతులు దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ దగ్గర నుంచి వీపీఆర్ వాటర్ ప్లాంట్‌లు, రోడ్లు, డ్రైన్లు నిర్మిస్తూ ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటున్నారన్నారు. సొంత తల్లికి, చెల్లికి, నాయకులకు వెన్నుపోటు పొడిచిన చరిత్ర మాజీ సీఎం జగన్ రెడ్డికి ఉందని చెప్పారు. గ్రామాల్లో అక్రమ కలెక్షన్లు తట్టుకోలేక వైసీపీ కార్యకర్తలు పార్టీ మారుతున్నారు. పెన్నా కరకట్ట మొత్తాన్ని దోచుకుతున్న ప్రసన్న కుమార్ రెడ్డి నీచపు బతుకు నెల్లూరు జిల్లాలో ఎవరిని అడిగినా చెబుతారన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాలిగోటికి కూడా సరిపోరని ప్రసన్నకుమార్ రెడ్డి ఆయన్ను విమర్శించడం సరికాదని చెప్పారు. మరొకసారి వేమిరెడ్డి దంపతులను గాని, కూటమి ప్రభుత్వాన్ని గాని విమర్శిస్తే తాము కూడా ప్రసన్న చిట్టా విప్పుతామని హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టిడిపి నాయకులు బెజవాడ వంశీ రెడ్డి, బుచ్చి టౌన్ పార్టీ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, ఇందుకూరుపేట మండల పార్టీ అధ్యక్షులు ఏ కొల్లు పవన్ రెడ్డి, విడవలూరు మండల అధ్యక్షులు యేటూరి శ్రీహరి రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మనసు దోచేలా మసులా బీచ్ ఫెస్టివల్

- ధూమ్ ధామ్‌గా ప్రారంభ వేడుకలు
- వేడుకలను ప్రారంభించిన మంత్రులు కందుల దుర్గేష్, కొల్లు రవీంద్ర




**మచిలీపట్నం, జూన్ 5 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** మచిలీపట్నంలో నిర్వహించిన మసులా బీచ్ ఫెస్ట్ మనసు దోచేలా వైభవంగా ప్రారంభ వేడుకలు నిర్వహించారు. 'ఇది మన ఊరు.. మన పండుగ' నినాదంతో మచిలీపట్నం మంగినపూడి బీచ్‌లో నాలుగు రోజులపాటు నిర్వహించనున్న బీచ్ ఫెస్టివల్లో భాగంగా తొలిరోజైనా గురువారం నిర్వహించిన నేషనల్ వాటర్ స్పోర్ట్స్‌ను గురువారం మంత్రులు కందుల దుర్గేష్, కొల్లు రవీంద్ర ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రారంభించారు. శుక్రవారం నుండి మూడు రోజుల పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగనున్నాయి. దక్షిణ భారత దేశంలోనే అతి పెద్ద ఈవెంట్‌గా మసులా బీచ్ ఫెస్టివల్ ఉండనుంది. ఎమ్యూజ్ మెంట్, ఎంటర్ టైన్మెంట్, అడ్వెంచర్ స్పోర్ట్స్ కూడా ఇక్కడ నిర్వహిస్తున్నారు. హెలీ రైడ్, పారా గ్లైడింగ్, స్పీడ్ బోట్, జెట్ సీ, బంగీ లాంటి క్రీడలను కూడా ఏర్పాటు చేశారు. శుక్రవారం సాయంత్రం నుండి తెలుగు సినీ కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తెలుగు వారి రుచులు, ప్రత్యేకంగా బందరు రుచులు, ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేసే లక్ష్యంతో సుమారు 100కి పైగా ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. అలాగే భారతదేశంలో ప్రత్యేకమైన రుచులతో కూడిన ఆహార పదార్థాలతో ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు, ఫెస్టివల్‌కు వచ్చే పర్యాటకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నేతృత్వంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

**ధూమ్ ధామ్‌గా ప్రారంభ వేడుకలు :**
గురువారం సాయంత్రం జాతీయ స్థాయి బీచ్ కబడ్డీ, ఆహ్వానపు బీచ్ వాలీబాల్, వాటర్ స్పోర్ట్స్ ను మంత్రులు అట్టహసంగా ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో క్రీడాకారులు చేసిన మార్చ్ ఫాస్ట్ అలరించింది. క్రీడాకారుల నుండి మంత్రులు గౌరవ వందనం స్వీకరించారు. శుక్రవారం సాయంత్రం నుండి మ్యాచ్‌లు ఫ్లడ్ లైట్ల వెలుగులో జరుగనున్నాయి. వివిధ రాష్ట్రాల నుండి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు చేరుకున్నారు. అనంతరం జాతీయస్థాయి కయాకింగ్, కానోయింగ్, నేషనల్ బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్ పోటీలను లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు మంత్రులు కందుల దుర్గేష్, రవీంద్రలో ప్రకటించారు. అనంతరం నేషనల్ బీచ్ కబడ్డీ పురుషుల, స్త్రీల ప్రారంభమయ్యాయి. నేషనల్ బీచ్ కబడ్డీ పురుషుల విభాగంలో 23 రాష్ట్రాల నుంచి జట్లు రాగా స్త్రీల విభాగంలో 22 రాష్ట్రాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. నేషనల్ బీచ్ కబడ్డీ పురుషుల విభాగంలో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ జట్లు పోటీ పడక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం జట్టు 22 పాయింట్లుతో విజయం సాధించింది. కర్ణాటక ఉత్తరాఖండ్ జట్ల మధ్య జరిగిన పోటీలో ఉత్తరాఖండ్ 21 పాయింట్లుతో గెలుపొందింది. హర్యానా జార్ఖండ్ జట్ల మధ్య జరిగిన పోటీలో హర్యానా 41 పాయింట్లతో విజేతగా నిలిచింది. స్త్రీల విభాగంలో పంజాబ్ పాండిచ్చేరి జట్ల మధ్య జరిగిన పోటీలో పంజాబ్ 33 పాయింట్లతో గెలుపొందింది. తమిళనాడు ఉత్తరాఖండ్ జట్ల మధ్య జరిగిన పోటీలో 04 పాయింట్లతో తమిళనాడు జట్టు విజయం సాధించింది. కర్ణాటక రాజస్థాన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ 43 పాయింట్లతో విజయం సాధించింది.

## ప్రజల హృదయాల్లో గళ్ళా మాధవిది చెరగనిముద్ర



**గుంటూరు, జూన్ 5 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** రాజకీయ రంగంలో అడుగుపెట్టిన అనతికాలంలోనే గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి వసంతం పూర్తయిన సందర్భంగా గళ్ళా మాధవిని పార్టీ శ్రేణులతో కలిసి అయన గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన క్షణం నుంచి గళ్ళా మాధవి ప్రతినిత్యం ప్రజలతో మమేకం అవుతూ ముందుకు సాగుతున్నారని కొనియాడారు. క్షేత్రస్థాయిలో నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజల సమస్యల్ని స్వయంగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయటం ముదావాహమన్నారు. ప్రజలు ఎదురుకుంటున్న స్థానిక సమస్యల్ని అసెంబ్లీలో ప్రస్థావించి వాటిని పరిష్కారానికి అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయంతో ముందుకు సాగుతున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం, మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం నుంచి భారీస్థాయిలో నిధులు తీసుకురావటంలో గళ్ళా మాధవి కృషి అభినందనీయమని ఆళ్ళ హరి అన్నారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్రాన్ని అన్ని విధాలా ముందుకు తీసుకువెళ్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల నాయకత్వంలో పనిచేయడం గర్వంగా ఉందన్నారు. రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్న ప్రధాని మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. తనపై ఎంతో నమ్మకంతో తనను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు తానెప్పుడూ ఋణపడి ఉంటానని గళ్ళా మాధవి అన్నారు. కార్యక్రమంలో కూటమి నేతలు మెహబూబ్ బాషా, నండూరి స్వామి, ధరణి, వడ్డే సుబ్బారావు, సంజీవ్, స్టూడియో బాలాజీ, మిరియాల వెంకట్, ఇల్లా శేషు, షాంషేర్, కోటి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు డిపోలో పర్యావరణ దినోత్సవ వేడుకలు

**వనమహోత్సవంగా చెట్లు నాటిన ఆర్టీసీ సిబ్బంది**



**ఎమ్మిగనూరు, జూన్ 5 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపీఎస్ఆర్టీసీ ఎమ్మిగనూరు డిపోలో వనమహోత్సవం వైభవంగా నిర్వహించారు. గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. డిపో మేనేజర్ సి.మద్దిలేటి నాయుడు స్వయంగా మొక్కలు నాటుతూ ఈ కార్యక్రమానికి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రతి ప్రాంతంలో చెట్లు విరివిగా ఉండాలని, పచ్చదనం పెరి గితే పరిసరాల వాతావరణం మెరుగవుతుంది. మొక్కలు నాటి వాటిని పెంచడం ద్వారా మాత్రమే దీర్ఘకాలికంగా పర్యావరణాన్ని కాపాడగలం" అని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద కనీసం రెండు మొక్కలు నాటి వాటిని మానులుగా మార్చాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వేప, నీలగిరి, బాదాం వంటి వృక్షాలను నాటారు. ప్రత్యేకంగా ఎంపిక చేసిన ఈ మొక్కలు పరిసరాల వైవిధ్యాన్ని పెంచి పర్యావరణాన్ని కాపాడేందుకు తోడ్పడతాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పునపరిశీలన అధికారి కే.మద్దిలేటి నాయుడు, ప్రజాసమాచార అధికారి కే.పంపాపతి, ఇన్చార్జి సీఐ ఎల్లప్ప, నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కార్యదర్శి ముస్తాక్ అహ్మద్, డిపో ఉద్యో గులు పాల్గొన్నారు. వారు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ మొక్కలు నాటడం ద్వారా తమ నిబద్ధతను చాటుకున్నారు. ఈ సందర్భంగా డిపో పరిసరాల్లో పచ్చదనం పెంపొందించేలా సిబ్బందంతా చురుకుగా పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## ఉనికి కోసమే వైసీపీ ఆందోళనలు

**జనసేన పార్టీ నేత అనురాధ**



**వేమూరు, జూన్ 5 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** వైసీపీ రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వంపై చేపట్టిన ఆందోళన కార్యక్రమాలు తమ పార్టీ ఉనికిని చాటుకోవడానికి జగన్ రెడ్డి ఆందోళనకు పిలుపునిచ్చారని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ విమర్శించారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకుందన్నారు. ఏడాది కాలంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ సూపర్ సిక్స్‌లో ఇప్పటికే మూడు హామీలు నెరవేర్చిన సంగతి వైసీపీ గుర్తుంచుకోవటం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. అధికారంలోకి రాగానే పెంచిన పెన్షన్ 3000 నుంచి 4000 రూపాయలకు పెంచామని, అదేవిధంగా మహిళలకు ఉచిత గ్యాస్ ఇప్పటివరకు రెండు పర్యాయాలు అందించేవారు గుర్తు చేశారు. ఈనెల 15వ తేదీన తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నామని, ఖరీఫ్ సాగు ముందే రైతులకు రైతు భరోసా అందిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే ఇచ్చిన హామీలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల నిర్మాణం చేపట్టి రోడ్ల నిర్మించింది ప్రజలందరికీ తెలుసు అన్నారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమరావతి రాజధాని పునర్నిర్మాణం జరుగుతున్న విషయం ప్రజలందరికీ తెలుసన్నారు, దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రాజధాని నిర్మాణం కోసం అందిస్తున్న సహకారం ప్రజలందరికీ తెలుసన్నారు, కేవలం రాజకీయ దురుద్దేశంతోనే వైసీపీ ప్రజల్లో ఉనికిని చాటుకోవడం కోసమే హందోళన కార్యక్రమాలు నిర్వహించిందని అనురాధ పేర్కొన్నారు, వైసీపీ అరాచక పాలన నుండి ప్రజలు విముక్తి చెంది కోటను ప్రభుత్వ సుపరిపాలనలో ఏడాది గెలిచిన సందర్భంగా గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును అభినందిస్తూ ప్రజలకు జనసేన పార్టీ తరపున అనురాధ ధన్యవాదాలు తెలియజేశారు.

## మిడ్‌రాండ్ నగరంలో జనసేన సంబరాలు

**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు సౌతాఫ్రికాలో ఘన అభినందనలు**



**మిడ్‌రాండ్ (సౌతాఫ్రికా), జూన్ 5 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఒక సంవత్సరం పూర్తైన సందర్భంగా, అలాగే జనసేన పార్టీ అధికారంలోకి వచ్చి తొలి ఏడాది విజయవంతంగా పూర్తయిన సందర్భంగా సౌతాఫ్రికాలోని మిడ్‌రాండ్ నగరంలో జనసేన శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు వాసి, జనసేన నాయకుడు గనిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన తెలుగు ప్రజల గర్వకారణంగా మారింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారిలో ఆశలు నింపింది. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వం గొప్పదని స్పష్టం చేశారు. సౌతాఫ్రికాలో స్థిరపడి ఉన్న మన తెలుగు వాస్తవ్యులపై జనసేన సిద్ధాంతాలు విశేష ప్రభావం చూపాయని" ఆయన తెలిపారు. "వైసీపీ అరాచక పాలనకు ప్రజలు గుణపాఠం చెబుతూ గడచిన ఎన్నికల్లో కూటమికి అవకాశం ఇచ్చారు. ఇప్పుడు ఏడాది కాలంలోనే రాజధాని నిర్మాణం, పోలవరం, వైజాగ్ స్టీల్ ప్లాంట్ వంటి కీలక సమస్యలపై కూరగాయలు కాకుండా, కార్యాచరణతో ముందుకు వెళుతున్నాం. సంక్షేమ, అభివృద్ధి రెండూ సమపాళ్లలో అందిస్తున్న ప్రభుత్వాన్ని చూసి ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారు గర్వపడుతున్నారు" అని శ్రీనివాస్ వివరించారు. ఈ వేడుకల్లో పసుపులేటి రాజగోపాల్, చీమట అంజి, తాడేపల్లి రాంబాబు, పండు, కుటురు సురేష్ తదితరులు పాల్గొన్నారు. వారంతా జనసేన పార్టీ స్థాపితమైనప్పటి నుంచే ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీకి తమవంతు సేవలందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వారు "జనసేన పార్టీ భవిష్యత్తులో కేంద్ర రాజకీయాల్లోనూ కీలక పాత్ర పోషించబోతోందని, కేవలం రాష్ట్ర రాజకీయాల్లో పరిమితంగా ఉండదని" ఆశాభావం వ్యక్తం చేశారు.

## సర్వేపల్లిలో పర్యావరణ దినోత్సవం

**మొక్కల నాటింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి, జనసేన సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్**



**సర్వేపల్లి, జూన్ 5 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని వెంకటాచల మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో గురు వారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ప్రతి కుటుంబం తన కుటుంబ సభ్యులతో కలిసి కనీసం రెండు మొక్కలు నాటాలి. ఇది మన పర్యావరణాన్ని కాపాడే చిన్న కానీ గొప్ప చర్య. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల నేపథ్యంలో మొక్కలు మనకు ప్రాణవాయువు ఇచ్చే వరమని గుర్తించాలి," అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని పండుగలా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామ పంచాయతీ ఆవరణల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ మద్దతును తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణ అనే ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఈ ప్రకృతి సంక్షేమానికి తనవంతు బాధ్యతను నెరవేర్చాలని నాయకులు కోరారు.

## ఘనంగా గ్రామదేవత బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం

- పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి
- వేద పండితుల మంత్రాల మధ్య గ్రామ దేవత బొడ్రాయికి ప్రత్యేక పూజలు
- ఊరు అభివృద్ధి చెందాలంటే గ్రామ దేవత చల్లగా చూడాలి



**పుట్టపర్తి, జూన్ 5 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** నియోజకవర్గ పరిధిలోని కొత్తచెరువు మండలం బండ్లపల్లి గ్రామంలో గ్రామ దేవత బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు వేదమంత్రోచనాలతో డబ్బు వాయిద్యాలతో బాణాసంచాలు పేలుస్తూ గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. గ్రామ దేవతకు అర్చనా పూజా కార్యక్రమాలు నిర్వహించి హారతులు పట్టి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ చాలా ప్రాముఖ్యత అని, గ్రామ బొడ్రాయిలు ఆ ఊరి క్షేమముకై ప్రతిష్టిస్తారని భావితరాలకు మన సంస్కృతి సంప్రదాయాలు మర్చిపోకుండా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల హిందూ సంప్రదాయాన్ని బతికించిన వాళ్ళు అవుతామని, పూర్వకాలంలో పెద్దలు గ్రామాల శ్రేయస్సు కొరకు గ్రామాన్ని భూత ప్రేత పిశాచాల పీడించబడకుండా అలాగే తమ గ్రామంలో ఎలాంటి అనారోగ్యాలు అంటువ్యాధులు రాకుండా ఉండేందుకై గ్రామ దేవతలను ప్రతిష్టించేవారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల కన్వీనర్ ఒలిపి శ్రీనివాసులు, టీడీపీ నాయకులు సాలగ్గారు శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సాంకోటి ఆదినారాయణ, మండల నాయకులు గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## "నా జీతం... మీ జీవితం కోసం!"

- చిత్రాడలో ముగ్గురు అనాథ పిల్లలకు నెలకు రూ.5,000 ఆర్థిక సాయం
- పిఠాపురం నియోజకవర్గంలో 42 మంది అనాథలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అండ



**పిఠాపురం, జూన్ 5 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** "నా జీతం... మీ జీవితం కోసం!" అంటూ సామాజిక స్పృహను చాటుతున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మరో హృదయాన్ని తాకే సంకల్పాన్ని ప్రకటించారు. పిఠాపురం నియోజకవర్గానికి చెందిన 42 మంది అనాథ చిన్నారులకు ఒక్కొక్కరికి నెలకు రూ.5,000 చొప్పున, మొత్తం రూ.2,10,000 ఆర్థిక సహాయాన్ని వ్యక్తిగతంగా అందిస్తానని తెలియజేశారు. ఈ సంకల్పం ప్రకారం, చిత్రాడ గ్రామంలో బుధవారం మొదటి విడతగా ముగ్గురు చిన్నారులకు ఆర్థిక సాయాన్ని జనసేన పార్టీ నాయకులచే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు సమన్వయంతో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సహాయం అందజేసిన జనసేన నాయకులు, "పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో అనాథ పిల్లల భవిష్యత్తు కోసం చేస్తున్న ఈ ప్రయత్నం ప్రేరణాత్మకం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఎంపీటీసీ, జనసేన పార్టీ నేతలు, జనసైనికులు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సామాజిక బాధ్యతతో ముందడుగు వేస్తున్న పవన్ కళ్యాణ్ ఈ ఉదాహరణ ద్వారా మరోసారి ప్రజల మదిలో తనకు ఉన్న స్థానం చాటుకున్నారు.